ఉ॥ 6-30 వందేమాతరం శుభోదయం 6-35 ప్రసారవిశేషాలు 6-45 భక్తిరంజని: మాతృవందనం 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీతశిక్షణ 7-30 అమరవాణి: సంస్కృత కార్యక్రమం 7-45 దేశభక్తి గేయాలు (హైదరాబాద్‌నుండి రిలే) 8-15 దేశభక్తి గేయాలు 8-30 పాలవెల్లి పిల్లల ప్రత్యేక కార్యక్రమం 9-30 (ఢిల్లీనుండిరిలే) మ. 11-30 క్రీడాసమీక్ష 12-35 వోలేటి వెంకటేశ్వర్లు 1-00 స్త్రీల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన. ప్రసార సమాప్తి. 2-10 క్రికెట్ సమీక్ష 3-00 (హైదరాబాద్‌నుండి రిలే) 4-00 క్రికెట్ సమీక్ష 5-05 ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమము బుర్రకథ 7-15 ఆంధ్రప్రదేశ్ గవర్నరు రిపబ్లిక్ దినోత్సవ సందేశము (హైదరాబాద్‌నుండి రిలే) 7-30 బాటసారులు (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 (హైదరాబాద్‌నుండి రిలే) 8-15 టి. ఎస్. రాజరత్నంపిళ్లై: నాదస్వరం 8-30 రేడియో న్యూస్‌రీల్ 8-55 అం. ప్రసంగం 9-15 అం. కార్యక్రమం 9-25 ఈనెల పాట 9-30 (ఢిల్లీనుంచి రిలే) 10-00 వోలేటి వెంకటేశ్వర్లు 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-43 వందేమాతరం 6-45 మంగళగానం 6-50 మాతృదేశస్తుతి 7-00 అరుల్‌వాక్కు 7-05 ఈ మాసపు పాట 7-10 నేటికార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 చిత్రగానం 8-15 బి వలె 9-15 (ఢిల్లీనుండి రిలే) 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కీర్తనమాల 12-45 దేశభక్తి పాడలేరో 1-00 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త.వా. 2-10 బొంబాయినుండి రిలే) 3-35 క్రికెట్ సమీక్ష 5-05 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కొట్టెయూర్ ఆర్. తంగవేలు 6-05 ప్రాంతీయ శెయిదగల్ 6-15 శెయిది కురిప్పగల్ 6-20 గ్రామస్థులకు 7-15 త. వా. 7-30 మద్రాస్ గవర్నర్ రిపబ్లిక్ దినోత్సవ సందేశము 7-45 టి. ఎస్. రామచంద్ర అయ్యర్: వీణ 8-15 నగరకుడి ఆరసు దినం 8-30 స్పెషల్ రేడియో సమీక్షలు 8-55 విరామ సంగీతం 9-00 కొట్టెయూర్ ఆర్. తంగవేలు 9-30 పాయ్యం మెయ్యం 9-45 తిరుక్కోయిల్ మురుగనరుళే: హరికథ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-38 వందేమాతరం 6-45 ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 కె. ఆర్. గణపతి: వేణువు 8-15 శీర్కాళి ఎస్. గోవిందరాజన్ 9-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 10-45 ఆటవిడుపు 11-30 కళారంగం 12-00 హనుమళి 12-30 సూర్యకాంతి 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 పాపామణర్ 3-00 సంగీత ఏకేడి 4-00 ప్రసార సమాప్తి.

(211.3. 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 క్రోలలుకోరిన పాటలు 7-15 వీణ వేణువు: 7-30 ఎ వలె 7-45 కొట్టుమురసె 8-00 కె. ఆర్. లక్ష్మి 8-30 టి. ఎస్. రామచంద్ర అయ్యర్: వీణ 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 (ఢిల్లీ నుండి రిలే) 10-00 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి జనగణమన.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 24: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. సన్నబియ్యం	75/84
2. దొడ్డుబియ్యం	55/65
3. ఆక్కుళ్ళబియ్యం	56/67
4. నంబరు 19 బియ్యం	55/60
5. గొటి బియ్యం	50/52
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కె. బియ్యం	
8. కుసుమ బియ్యం	
10. ఢిల్లీ బోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	46/50
12. వాష్ జొన్నలు	36/40
13. పచ్చ జొన్నలు	36/38
14. పసుపు	142/166
15. కందులు	61/64.50
16. ఎర్రకందులు	57/60
17. పెసలు	54/60
18. మినుములు	58/64.50
19. లంకలు	
20. శనగలు	51.50/52.50
21. ఉలవలు	27.50/28.50
22. బెల్లము	55/65
23. మిర్చి	100/190
24. చింతపండు	25/60
25. ఉలిగడ	20/27
26. గోధుమలు	60/72
27. పిర్రగోధుమలు	
28. కుక్క గోధుమలు	
29. కుసుములు	48/51
30. నువ్వులు	100/125
31. ఇలాతి పలుకు చిన్నవి	75/80
32. ఇలాతి పప్పు పెద్దది	98/102
33. ఆముదాలు	59/61.50
34. పత్తి గింజలు	32/38
35. నూనె	18.00
36. పెద్ద కందిపప్పు	88/90
37. చిన్న కందిపప్పు	84/85
38. పెసరపప్పు	83/85
39. శనగ పప్పు	79/80
40. సీన శనగ పప్పు	65/68
41. మినుపప్పు	80/81
42. లంక పప్పు	65/66
43. ధనియాలు	75/99
44. ఇలాతికాయ	

వెంకీమార్కెట్

హైదరాబాద్, జనవరి 24 సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబ్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1 కిలోగ్రాము రు. 260-00
2. వెండి 10 గ్రాములు రు. 2-65

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 24:

వెండి కిలోగ్రాం	రు. 260.00
వెండి చిల్లరధర (10 గ్రాములకు)	2.63
వేరుశెనగ నూనె	
మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు	182.00
వేరుశెనగ పిండి (72 కిలోగ్రాముల బస్తా) రు.	28.00

మార్చి 17, 18 లలో ఋణదాతల సభ

పారిస్‌లో: తేలిక షరతులపై విడి సహాయాన్ని భారత కోరే సూచన

న్యూఢిల్లీ, జనవరి 23: భారత ఋణదాతల బృందం సమావేశం మార్చి 17, 18 తేదీలలో పారిస్‌లో జరుగుతుంది. అప్పుడు భారతదేశం ఆ బృందపు దేశాలను ప్రాజెక్టులతో సంబంధంపెట్టకుండా తేలిక షరతులపై సహాయాన్ని ఇప్పించవలసిందిగా కోరుతుందని ప్రభుత్వప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

1964-65 సంవత్సరంలో తనకు అవసరమయ్యే విదేశీద్రవ్యం సహాయాన్ని భారత దేశం విశదంగా ఋణదాతలకు తెలియజేస్తుందని, అంతేగాక 1965-66 సంవత్సరంలో అవసరమయ్యే సహాయాన్నిగూర్చి గూడా సూచిస్తుందని ఈ ప్రతినిధి తెలియజేశారు.

నాల్గవ ప్రణాళిక ప్రారంభంలో విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాలు మొదలైన రంగాలలో కొంత ఒడుదుడుకులు ఏర్పడగల అవకాశం వుంది. అందువల్ల ఈ అవ్యవస్థను నివారించుకోడానికి తాత్కాలికచే ప్రయత్నాలను గూడా భారత దేశం ఈ సభలో పేర్కొంటుంది.

ఋణదాతలు ఇదివరకు వాగ్దానంచేసిన సహాయం రూర్‌కేలా విస్తరణ, దుర్గాపూర్ కర్మాగారం అభివృద్ధి మొదలైన కార్యక్రమాల నిర్వహణకోసం సమకూర్చబడుతుందని గూడా ఈ ప్రతినిధి అన్నారు.

1964-65 లో ఎంత సహాయం అవసరం అవుతుందో ఇంకా తేల్చడం జరగలేదని, ప్రస్తుతం ఈ మొత్తాన్ని తేల్చడానికి వివిధ మంత్రిత్వశాఖలమధ్యన మంతనాలు సాగుతున్నాయని, అంతేగాక భారతప్రభుత్వ ఉద్యోగులు, ప్రపంచబ్యాంకు ప్రతినిధి శ్రీ సీటర్ రైట్‌లో ఈ సహాయం అవసరాలకు గూర్చి, భారతదేశం వివిధ రంగాలలోను సాధించిన అభివృద్ధినిగూర్చి మంతనాలు సాగిస్తున్నారని గూడా ఆయన చెప్పారు.

మార్చిలో జరిగే ఋణదాతల సమావేశంలో భారతదేశపు అవసరాలనుగూర్చే చర్చ జరుగుతుందని, వాగ్దానాలు చెయ్యడం ఆ తర్వాత జరిగే ఆ బృందం సమావేశంలో జరుగుతుందని చెప్పారు.

సదేసంవత్సరం సహాయాన్ని అర్థించే ప్రాజెక్టులలో జోకోను చేరుస్తారా అని అడగ్గా, ప్రభుత్వ ప్రతినిధి ఆ విషయమై సమాధానం చెప్పలేదు.

ప్రపంచబ్యాంకు ప్రతినిధి శ్రీ రైట్, ఉపశాఖ ఉద్యోగులతో ఒకటి రెండు రోజుల్లో చర్చలు సాగిస్తారు అన్నారు.

'తేలిక షరతులపై సహాయం' అంటే ఏమిటోగూడా ప్రభుత్వ ప్రతినిధి ఈ సందర్భంలో వివరించారు. తక్కువవడ్డీ; దీర్ఘకాలం మీద ఋణాలను తీర్చుకునే సదుపాయం—ఇవే తేలిక షరతులంటే—అన్నారు. పశ్చిమరాజ్యాలు ఇట్టి సహాయం అవసరాన్ని గుర్తించాయని, అయితే కొన్నిదేశాలలో ఇందుకు తగిన సదుపాయాలు లేకపోవడంవల్ల ప్రాజెక్టులలో ముడిలేని విడిఋణాలను ఈ విధంగా సమకూర్చడం ఇంకా సాధ్యపడటంలేదని ఆయన అన్నారు.



అమెరికా ప్రయోగించిన మందసము: 135 అడుగుల నిడివిగల ప్రతిధ్వనించే ఉపగ్రహాన్ని మడిచి ఇమడ్చటానికి ఉద్దేశించబడిన ఈ గుండ్రటి మందసపు వ్యాసం 44-36 అంగుళాలకంటె తక్కువేవున్నది. ఈ మందసాన్ని మూసివుంచే అంచులలో దట్టించబడిన ప్రేలుడు పదార్థం, మందసం రెండుభాగాలుగా విడిపడేట్లు ఎగరగొడుతుంది. అప్పుడు అందులోని గాలిగుమ్మటం బయటపడుతుంది.

అమెరికా సమాచార శాఖ కొత్త డైరెక్టరుగా కార్ల్ రావెన్

వాషింగ్టన్, జనవరి 22: ఫిన్లాండులో అమెరికా రాయబారిగాఉన్న కార్ల్ టి. రావెన్‌ను ఎడ్వర్డ్ ఆర్. మర్రో స్థానే అమెరికా సమాచారశాఖ డైరెక్టరుగా ప్రెసిడెంట్ జాన్సన్ నియమిస్తారు. శ్రీ మర్రో అనారోగ్య కారణాలవల్ల త్వరపడి రాజీనామా ఇచ్చారు.

వైట్‌అవుస్ సమాచారాధికారి పి. యల్. కౌలిజన్ ఈ సంగతి తెలుపుతూ ప్రెసిడెంటి మంత్రిమండలి, జాతీయ భద్రతాసంఘ సమావేశాలలో పాల్గొనే తారా నీగ్రో శ్రీ రావెన్ అన్నారు. ఈయన వయసు 38 సంవత్సరాలు.

రావెన్ నియామకాన్ని — అన్ని ముఖ్య ప్రభుత్వ నియామకాల విషయంలోవలెనే — సెనేటు ధ్రువపరచవలసి ఉన్నది. కాలిఫోర్నియాకు ఈయన స్థానే పనిచేయగలిగిన రాయబారి నియామకం ఇంకా జరగలేదు.

బాగ్దాద్‌లో పనిచేసిన పిదప ఈ పదవిని శ్రీ రావెన్ ను ఎంచుకోవటం జరిగిందని "అమెరికాసంగురించి నిజాలను విస్తరించే ఈ ముఖ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించటానికి ఈయన తగిన సమర్థుడు" అని మంగళవారం నాడు ప్రెసిడెంట్ జాన్సన్ చెప్పారు.

పత్రికా రచయితగా రావెన్ను గురించి చెబుతూ ప్రెసిడెంటు, 1953 లో పదిమంది అసాధారణ ప్రజ్ఞగల యువకులలో ఈయన ఒకడుగా ఎన్నికైనారని అన్నారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో ఆయన సాగించిన పర్యటనలు, ఆ ప్రాంతాలను గురించి ఆయన చేసిన రచనలు, విదేశాంగశాఖ పబ్లిక్ వ్యవహారాల డిప్యూటీ అసిస్టెంటు సెక్రటరీగా సమితి సర్వప్రతినిధిసభలో అమెరికా ప్రతినిధివర్గ సభ్యుడుగా, ఫిన్లాండులో రాయబారిగా ఆయన చేసిన కృషిని గురించి ప్రసిడెంటు పేర్కొన్నారు.

ప్రభుత్వ పదవులకు రాకముందు శ్రీ రావెన్ మినియాపాలిస్ "ట్రిబ్యూన్" పత్రికలో 13 సంవత్సరాలు పనిచేశారు. ఎన్నో పుస్తకాలు రచించారు.

జర్నలిజమ్‌లో సీన్మా జర్నాలీ వార్షిక బహుమతులను శ్రీ రావెన్ పదునారు మూడు సార్లు గెలుచుకొన్నారు. 1962 లో సమితిలో అమెరికా ప్రతినిధిగా పనిచేసిన తరువాత ఆయన 1963 లో ఫిన్లాండులో రాయబారిగా నియుక్తులైనారు.

రేడియో టెలివిజన్ వ్యాఖ్యాతగా విశేష ఖ్యాతి గాంచిన శ్రీ మర్రో 1961 మార్చిలో అమెరికా సమాచారశాఖ డైరెక్టరైనారు.

'దేశంలోకొత్త ఎన్నికలు అవసరం' రంగా సూచన

కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలపై నిశిత విమర్శ: ముఖ్యమంత్రికి సలహా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 23:

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులు, లోటుపాట్లదృష్ట్యా దేశంలో కొత్త ఎన్నికలు జరగాలని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడు ఇచ్చట కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులలో, లోటులలో కొన్ని ఘోరమైనవి వున్నాయి అనిగూడా శ్రీ రంగా విశదం చేశారు.

నేటి మధ్యాహ్నం ఇచ్చట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ శ్రీ రంగా ఇంకా ఇట్లా చెప్పారు: "చైనా దురాక్రమణదారులు ఇంకా భారత భూభాగాన్ని వదిలిపెట్టిపోలేదు. నాయిన్ ఆఫ్ అమెరికా ఒప్పందం వ్యవహారం నానాగోల అయిపోయింది. మూడవ ప్రణాళిక విఫలమైపోయిందని అంగీకరిస్తూనే వున్నారు రాజ్యాంగానికి తెస్తున్న 17 వ సవరణలలోచేర ప్రజలకు ఇచ్చిన ప్రాథమిక హక్కులనే భంగపరుస్తున్నదిగా వుంది. ఇప్పుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తిరిగి మంత్రివర్గంలో ప్రవేశించడంతో కామరాజ్ పథకం నట్టేటపోయింది. ఆపథకం బండారం బయటపడిపోయింది. ఈ ఒక్క విషయాన్ని బట్టి, కాంగ్రెస్ మాటలు ఎట్లా మాయమాటలో ప్రజలకు ఇప్పటికి అర్థం అవుతుండాలి.

"ఇన్ని కారణాలచేత మేము ఇప్పుడుదేశంలో తిరిగి ఎన్నికలు ప్రకటించాలని కోరుతున్నాము. ఈ ఎన్నికలను త్వరగా జరిపే పక్షంలో రాష్ట్రాలలో మాపార్టీ అధికారాన్ని కైవశం చేసుకోగల దమేగాక పార్లమెంటులో గూడా తగినంత బలాన్ని సంపాయించుకో గల్గుతుంది. కాంగ్రెస్ ఇప్పుడు "మైనారిటీ ఓటు"తో దేశాన్ని ఏలుతోంది. అందువల్ల ప్రజలకు హక్కులకు భంగం కల్గించేచట్టాలను చేయగల అధికారం ఈపార్టీకి ఇప్పుడులేదు.

"ఈ అన్ని విషయాలను మాపార్టీ జనరల్ కౌన్సిల్ బెంగుళూరులో వచ్చేవారంలో చర్చిస్తుంది.

"ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్‌వారు ఆదనపు భూమిఇస్తుకు, రాజ్యాంగం 17 వ సవరణకు వ్యతిరేకంగా సత్యాగ్రహం ప్రారంభిస్తారు. అధికశిస్తు రద్దుకు ఉద్యమాన్ని ముఖ్యమంత్రి "ద్రోహ చర్య"గా పరిగణిస్తాము అన్నారు. అట్లా అనడం తప్పు. ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ముఖ్యమంత్రి అర్థం చేసుకోవడం మంచిది."

"గుజరాత్‌లోను, ఒరిస్సాలోను నేను సాగించిన పర్యటనం జయప్రదమైంది. కచ్ జిల్లాలో ఒక్క స్వతంత్రపార్టీ తప్ప మరి ఇంకో పార్టీయేలేదు. ఇటువంటి జిల్లాలు అనతికాలంలో దేశంలో ఇంకా చాలా ఏర్పడగల వని భావిస్తున్నాను."

రాజ్యాంగం 17 వ సవరణబిల్లు ఇంకా లమోదింపబడకముందే ఈ ఆందోళన అవసరం ఏమివచ్చింది అని ప్రశ్నించగా, ఈ బిల్లును ప్రభుత్వం ఉప సంహరించేట్లు చూడ్డానికి, ఈ సవరణవల్ల జరిగే అపకారాన్ని గురించి ప్రజలను జాగరూకులను చెయ్యడానికి ఈ ఉద్యమం అవసరమౌతున్నదని శ్రీ రంగా సమాధానం ఇచ్చారు.

కిసాన్ సమ్మేళన్ జరిపే వ్యక్తి సత్యాగ్రహానికి తమపార్టీ మద్దతు చేకూరుస్తుందని అన్నారు.

ఈ ఉద్యమంలో స్వతంత్రపార్టీని బలపరుస్తామని జనసంఘం నాయకుడు శ్రీ వాజపేయి అన్నందుకు స్వతంత్ర పార్టీ నాయకుడు హర్షించారు.

ప్రజాస్వామ్య ప్రతిపక్షాలతో నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ

మసానీ సూచన: బెంగుళూరు సభలో స్వతంత్రపార్టీలో చర్చ జరిగే అవకాశం

బొంబాయి, జనవరి 23: స్వతంత్రపార్టీ, జనసంఘం, పి. ఎస్. పి., సోషలిస్టులను కలుపుకొని నేషనల్ డెమొక్రటిక్ స్థావనను గూర్చి బెంగుళూరులో జరిగే అఖిలభారత స్వతంత్రపార్టీ మహాసభలో చర్చ జరుగుతుందని అపార్టీ కార్యదర్శి శ్రీ మసానీ చెబుతున్నారు.

ఈ మహాసభ ఫిబ్రవరి 1, 2 తేదీలలో జరుగుతుంది.

కాంగ్రెస్ వైఫల్యం, కమ్యూనిజంవైపుకు పురోగమనం వీటినిబట్టి మన పార్టీలో తక్కిన ప్రజాస్వామ్యపక్షాలతో చేటులు కలవడం అవసరమని, దేశ సమస్యలకోసం వివిధ ప్రజాస్వామ్యపక్షాలు తమతమ విశిష్టతలను వదులుకోవడం అవసరమన్న భావంగూడా స్వతంత్రపార్టీ సభ్యులలో కల్గుతున్నదని శ్రీ మసానీ తెలియజేశారు.

ఈ కలియికనుగురించి ఇతర పార్టీలవైఖరి ఎంత ఉత్సాహజనకంగా లేదని శ్రీ మసానీ అంగీకరించారు. అందువల్ల ప్రత్యేక సమస్యలపై సమష్టి పరియుటనను సాధించేందుకు, పనే ఎన్నికలలో ప్రతిపక్షాలవిజయంకోసం, విపక్షాలమధ్యను ఒప్పందాలు—కుదుర్చుకోడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

ఇంతకుముందు చైనా దురాక్రమణవిషయంలోను, ఉపన్నికలసందర్భంలోను ప్రతిపక్షాలు కలసి పనిచేయడం జరిగిందని, కేంద్రప్రభుత్వంపై ఆచార్య కృపలానీ తెచ్చిన అవిశ్వాస తీర్మానంపై చర్చలలోగూడా ఈ కలిసి పని చేయడం అభివ్యక్తమైందని శ్రీ మసానీ వివరించారు.

చైనావాళ్లు భారత భూభాగాన్ని వదలకపోవడం, ప్రణాళిక విఫలంకావడం, శ్రీ నెహ్రూ ఆరోగ్యంచెడటం ఈ మొదలైన అన్ని సమస్యలను దృష్టిలోపెట్టుకొని, ప్రజాస్వామిక పక్షాలు తమమధ్య సంబంధాలను సంయోజితం చేసుకోవడంకోసమేగాక, ప్రభుత్వ బాధ్యతలను వహించడానికిగూడా సిద్ధం కావలసివుంటుంది అన్నారు.

"ఈ అన్నిపార్టీలు కలియడం, మిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పగల్గడం అసాధ్యమైన పదయంకాదు. ప్రస్తుతం పార్లమెంటులో మనపార్టీలు దేశంలోని ఓటింగు బలంలో 37 శాతాన్ని కల్గివున్నాయి. కాంగ్రెస్‌బలం 45 శాతంగావుంది. వచ్చే ఎన్నికలలో ఇది తారుమారుకావచ్చు. ప్రతిపక్షాలకు బలం అధికం అవచ్చు" అన్నారు.

శ్రీ నెహ్రూ ప్రధానమంత్రిపదవి వదులుకునేసమయంలో ఆతర్వాత ఏర్పడే ప్రభుత్వం కొత్త విధానాలు జరవవలసి వుంటుందనిగూడా శ్రీ మసానీ అభిప్రాయపడుతున్నారు.

శివబాలయోగీంద్రులు

విజయవాడ, జనవరి 24: రామచంద్రపురం తాలూకా ఆదివారపుపేట వాస్తవ్యులు శ్రీ శివబాలయోగీంద్రులు ఫిబ్రవరి 3వ ఇక్కడికివచ్చి కన్యకాపరమేశ్వరీ సత్రంలో బస చేస్తారు.

అణ్వాయుధ వాహకాలకు నౌకా విమానాశ్రయాలు బంద్

శ్రీలంక నిర్ణయం: సిరిమావో ప్రకటన

కొలంబో, జనవరి 24: అణ్వాయుధాలను కొనిపోతున్న, లేదా అణుయుద్ధ పరికరాలు అమర్చబడిన నౌకలనూ, విమానాలనూ శ్రీ లంకప్రభుత్వంఇకమీదట తన ప్రాదేశిక జలాలలోకీ, రేవులలోకీ రానివ్వదని ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే రాత్రి ప్రకటించారు.

అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించటము, అణుపరీక్షలనుండటాల నిర్మూలనకు తోడ్పడటము ప్రభుత్వం తనవిధానంగా పెట్టుకొన్నదనీ దానికనుగుణంగానే ఈ నిర్ణయం చేయటమైందనీ ఆమె అన్నారు.

ప్రభుత్వ విదేశాంగ విధానంలో విశ్వాస రాహిత్యం వెల్లడిస్తూ పార్లమెంటు సమావేశసభలో ఒక స్వతంత్ర సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానంపై నాల్గురోజులపాటు సాగిన చర్చలో పాల్గొంటూ ఆమె ఈ వివరణ తెల్పారు సభవారు ఆ తీర్మానాన్ని తిరస్కరించారు.

హిందూమహాసముద్రంలో అమెరికా నౌకాదళం నౌకా పికార ప్రతిపాదన గురించి కూడా శ్రీమతి సిరిమావో ప్రస్తావించారు. హిందూ మహాసముద్రంలోకి అణ్వాయుధ బలగాన్ని పంపాలని అమెరికా తలపెట్టిందన్న దానిపై శ్రీలంక ప్రభుత్వం తనఆందోళనను డిసెంబరు 16-నే అమెరికా ప్రభుత్వానికి తెలియజేసింది. దానికి సానుకూలమైన జవాబు వచ్చింది. శ్రీలంక ప్రభుత్వానికి అభ్యంతరం వుంటే తమ నౌకరేపో కొలంబో రేవులోకి రావని, కనుక ఈ విషయమై శ్రీలంకకు ఆందోళన ఎందుకో తమకు బోధపడటంలేదని అమెరికా ప్రభుత్వం వ్రాసింది. అదికాక అమెరికా నౌకలు కొలంబోనూ ఈ ప్రాంతంలోని రేవులకు రావటం పరిపాటేనని, ఆ రావటంలో ఉద్దేశం ఈ ప్రాంతాన్ని పరిరక్షణ చేసుకోవటమూ; ఇక్కడ శాంతిస్థితిత్వాలకు లమెరికాకుగల నిరంతర ఆసక్తిని వెల్లడించటమూ నడకూడా అ ప్రభుత్వం వ్రాసింది అని శ్రీమతి సిరిమావో తెలియజేశారు.

పౌరస్వాతంత్ర్యంలేని భారతీయులసమస్య

సత్వరపరిష్కారానికి సిరిమావో విజ్ఞప్తి

కొలంబో, జనవరి 23: భారత సింహళ సమస్య సత్వర పరిష్కారం కోసం ప్రధానమంత్రి సిరిమావో నేడు విజ్ఞప్తి చేశారు.

సింహళం పార్లమెంటు ఎగువసభలో ప్రభుత్వ విదేశాంగ విధానంపై జరిగిన చర్చలో మాట్లాడుతూ తాను ఈ సమస్య పరిష్కారంకోసం భారత మహా ప్రధానియొక్క ధార్మికబుద్ధి, న్యాయచింతనలపై ఆధారపడుతున్నామనిగూడా ఆమె అన్నారు.

ఈ సమస్య బ్రిటిష్‌వారి హయాంనుంచి దిగుమతి అయిందని, అయితే 1939 నుంచి గూడా ఈ సమస్యను గౌరవప్రదంగా పరిష్కరించుకోవాలనే భారత జాతీయ నాయకులు అనుకున్నట్లు చెప్పడానికి దృష్టాంతాలు వున్నాయని అంటూ శ్రీమతి సిరిమావో, కీ॥ శ॥ డా. రాజేంద్రప్రసాద్, సర్ డి. బి. జయతిలకకు పంపిన తంతిని, 1939 జూన్ 27 న శ్రీ నెహ్రూ స్వయంగా సర్ జయతిలకకు వ్రాసివున్న ఉత్తరాన్ని ఉదహరించారు. అంతేగాక 1939 లో శ్రీ నెహ్రూ సింహళానికి వచ్చినప్పుడు సింహళ ప్రభుత్వ ప్రతినిధులమధ్య శ్రీ నెహ్రూమధ్య జరిగిన మంతనాల తాలూకు వ్యవహారం పత్రాలుగూడా కీ. శే. బండారనాయకే కాగితాలలో లభించాయని చెప్పారు. ఈ సమస్యను (సింహళ భారతీయుల సమస్యను) గౌరవప్రదంగా పరిష్కరించుకోవాలనే భారత నాయకులు వాంఛించి వున్నట్లు ఇందువల్ల వ్యక్తం అవుతున్నది. మన అదృష్టం కొద్దీ శ్రీ నెహ్రూ వున్నారు. ఆయన ధర్మబుద్ధిమీద నాకు ఆశవుంది. ఈ సమస్య అందువల్ల త్వరగా పరిష్కారం అవుతుందని అనుకుంటున్నాను. అదీగాక ఇది మన ఉభయదేశాలకు మాత్రమే సంబంధించిన సమస్య. దీనిని గూర్చి పెద్దగోల అనవసరం అన్నారు.

సింహళ పౌరులుగా సమోదుకాని భారతీయులను ఏ దేశానికి చెందని వారినిగా సింహళం ఎప్పుడూ గుర్తించలేదని, భారత-పాకిస్తాన్ చట్టంక్రింద పౌరులను సమోదు చేసుకొనడం పూర్తి అయిందని, ఇట్లా దాదాపు 134000 మంది భారతీయులు సమోదు అయినారని, ఈలోగా భారత హైకమిషన్ 50969 మందిని మాత్రమే భారత పౌరులుగా సమోదు చేసిందని అమె చెప్పారు.

భారత పౌరులైనవారు "స్టాన్‌పోర్టులు" పుచ్చుకొని స్వదేశానికి తిరిగిపోయే విధంగా ప్రోత్సహించడానికి ఈ సంవత్సరం బడ్జెట్ అంచనాలలో ఏర్పాట్లు వున్నాయనిగూడా శ్రీమతి సిరిమావో చెప్పారు.

"రెండు సంవత్సరాలుగా ఈ భారతీయుల వ్యవహారాన్నిగూర్చి ఉభయదేశాలమధ్యను ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. ఈ సమస్య పార్టీ రాజకీయాలకు అతీతమైంది. ఇది గౌరవప్రదంగా మంతనాలద్వారా పరిష్కారం అయ్యేందుకు అందరి సహకారం అవసరం" అన్నారు.

ఢాకాలో భారత ఉద్యోగుల స్థితి

న్యూఢిల్లీ, జనవరి 23: ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషన్ సిబ్బంది తమ కుటుంబాలతోసహా పనిలో గృహాలను వదలి ఛాన్సెరీ భవనాలలో నివసిస్తున్నారని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

మతకలహాల నిమ్మట వారు భద్రతకోసం ఇళ్ళువదలి వెళ్ళిపోవాలి వచ్చిందన్నారు:

వారిపై జరిగిన దాడులు జరిగినట్లు వర్తమానం రాలేదన్నారు.

కలకత్తాలో ప్రశాంతి

కలకత్తా, జనవరి 23: 24 పరగణాల జిల్లాలోని జగత్‌దల్ ప్రాంతంలో జరిగిన ఒక హత్య తప్పితే కలకత్తాలోను, ఇతర జిల్లాలోను పరిస్థితి ప్రశాంతంగా వున్నదని నేటి రాత్రి అధికారవర్గాలు తెలియజేసినవి.

జగత్‌దల్‌లో జరిగిన అల్లరి సందర్భంగా 16 మందిని అరెస్టుచేశారు.

జగత్‌దల్, నవపాడ, బీజ్‌పూర్, నఫాట్ ప్రాంతాలలో సాయంకాలం బయటనుంచి ఉదయం అరుదాకా కర్ఫ్యూ విధించారు.

తిరిగి దొరికిన ఆస్తి: ముఖ్యమంత్రి వెల్లడి

కలకత్తా, జనవరి 23: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేటి రాత్రి విలేకరులతో ముచ్చటిస్తూ నిన్నటివరకు దాదాపు 2,68,900 రూపాయల విలువచేసే అన్నులు వివిధ ప్రాంతాలనుంచి చేబట్టినట్లు తెలియజేశారు. అల్లరుల సమయంలో గల్లంతయిన అన్నులివి.

రక్షణ శిబిరాలలో నివసిస్తున్న 53,000 మందిలో 29,000 మంది తమతమయిళ్ళకు తిరిగి వెళ్ళారని, వారిలో దాదాపు 50 మంది హిందువులుకూడా వున్నారని చెప్పారు.

ధాన్యంకొనుగోలుకు గరిష్ఠ ధరలు

మద్రాస్ ప్రభుత్వం ఆలోచన

మద్రాస్, జనవరి 23: ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు శాసనసభలో మిల్లర్లు వర్తకులచే ఉత్పత్తిదార్లనుండి ధాన్యము కొనుగోలుకు గరిష్ఠ ధరలు నిర్ణయించే విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

నిర్బంధ సేకరణ పథకముక్రింద ప్రభుత్వానికి ఇచ్చేందుకు మిల్లర్లుచేసే కొనుగోలుకు సేకరణ ధరలు నిర్ణయించి ప్రకటించబడినవి. ఇప్పుడు నిర్ణయించబడలేని గరిష్ఠ ధరలు సేకరణ ధరలకంటె ఎక్కువగా వుండవన్నారు.

మిల్లర్లు సేకరణ ధరకు ధాన్యమునంతా కొంటున్నట్లు ఫిర్యాదులు అందినవని ముఖ్యమంత్రి తెలియజేశారు. నిల్వల్లో కొంత భాగము మాత్రమే మిల్లర్లు ప్రభుత్వానికి స్వాధీనము చేయవలసి వున్నందున వ్యవసాయదార్లకు మార్కెటు ధరల ప్రయోజనము లేకుండా పోతున్నదని అన్నారు. తంజావూరు జిల్లాలో ధరలు పడిపోవుటకు ప్రభుత్వ సేకరణ కారణమనే వాదమును ముఖ్యమంత్రి నిరాకరించారు. వ్యవసాయదార్లకు ధరగిట్టుబాటుయ్యేటట్లు చూడటమే ప్రభుత్వ విధానమని చెప్పారు.

ఉత్పత్తిదార్లనుండి నేరుగా లెవీపద్ధతిన సేకరించుటలో చాలా చిక్కులు వున్నాయని చెప్పి అనూచానను ముఖ్యమంత్రి నిరాకరించారు.

మౌంట్‌రోడ్‌లో కారు దొంగతనం

మద్రాస్, జనవరి 23: నుంగంబాకమునకు చెందిన చల్లయ్య (28) అనేవానిని నగర పోలీసులు నిన్న గిండిదగ్గర అరెస్టుచేశారు. కారులో చెంగల్పట్టువైపుగా వెడుతూవుండగా ఈ అరెస్టు జరిగింది. మౌంటురోడ్‌లోని ఒక ఆటోమొబైలు కంపెనీనుండి ఈకారు దొంగిలించబడినదని లరోపించబడింది. చల్లయ్య ఆ కంపెనీలో డ్రయివరుగా పనిచేస్తున్నాడు. ఈనెల దర్బమున అదే కంపెనీలో అకౌంటెంటు ఉమాపతి (50) ని సోమవారంనాడు అరెస్టు చేశారు.

క్రోధి ఉగాది సంచిక

ఆంధ్రపత్రిక క్రోధి ఉగాదిసంచిక ఉగాదినాటికి రాగలదు. కాబట్టి సాధ్యమైనంత త్వరలో తమ రచనలను పంపవలసినదిగా రచయితలను, చిత్రములను పంపవలసినదిగా చిత్రకారులను కోరుచున్నాము.

—సంపాదకుడు.

మద్రాసు ఆటో సర్వీస్‌వారు లభింపజేస్తారు

క్లైవైట్

ఇంజన్ బేరింగులు బుషింగులు త్రష్ట్ వాషరులు

క్లైవైట్ బేరింగులు అసలైన పరికరాలతో తుందూసుగూ కాతాదుల సంతృప్తికి గారంటీ విస్తాయి. అరిగిపోయిన ఇంజన్ బేరింగులను ఉపయోగించడంవల్ల అధికంగా ఫ్యూయల్ ఖర్చు, ఇంజన్‌లో శబ్దాలు, ఎక్స్‌ట్రా పొగ, ఇంజను అధికంగా వేడెక్కిపోవడము, తిరుగుదలలో మందకొడితనము మొదలైనవి సంతప్తిస్తాయి. క్లైవైట్ పరికరాలను ఉపయోగించి దీర్ఘకాలపు మన్నిక కార్య నైపుణ్యంతోపాటు పొదుపునుకూడా పొందండి.



తయారుచేయువారు: బైమెటల్ బేరింగ్ లిమిటెడ్, మద్రాసు.

మద్రాసు, ఆంధ్ర, కేరళ మరియు మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:

మద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు — బెంగుళూరు

JWT/MAS/2478

మీ శిరోజములకు కొత్త శోభ

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

శిరోజములను మృదువుగాను సౌగంధముగాను వుంచుతుంది



కొరిగా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను శిరోజాలకు రాసుకోండి. శిరోజములను మూడు భాగాలుగా విడదీయండి; మధ్యభాగమును పైకెత్తి మరిపెట్టి ఏటుగా ప్రక్కకు తిప్పండి. మిగతారెండుభాగములను ఆరుగా ఆ చుట్టు చుట్టూ రెండువైపులా దిప్పండి. అందంగా వస్త్రపుతో ఆ చుట్టును కప్పుకొనండి. దీని క్రింది పైపు వెనుకభాగమును దువ్వినట్లే. మృదువైన శిరోజములకు పూర్తిగా అందమైన వేవార్ సమకూడుతుంది

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి.



ప్రపంచంలోని వివిధ మతాలకు చెందిన ప్రతినిధుల మహాపరిషత్తు 1893 లో షికాగో నగరంలో ఈ భవనంలోనే జరిగింది; ఇక్కడే స్వామి వివేకానంద ప్రపంచ ప్రతినిధులను ముగ్ధులనుచేసే గంభీరోపన్యాసం ఇచ్చారు.

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్తు సం॥ మాఘ శుద్ధ ఏకాదశి

1964 సం॥ జనవరి 25 శనివారం శు॥ ఏకాదశి ప. 2-54; రో హి ణి ప. 3-19; వర్జ్యం ఉ. 7-56 ల 9-25 రు; వర్జ్యం రా. 8-29 ల 9-57 రు.

శు॥ ద్వాదశి జనవరి 26 ఆదివారం ఆ॥ ద్వాదశి ప. 12-16; మృగశిర ప. 1-23; వర్జ్యం రా. 9-7 ల 10-35 రు.



ఆంధ్రపత్రిక

ఒడుదేయని యొసరించిన
నరవర యప్రియము తన నవనంబునకగు దా
పొరుంకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృత్తు సం॥ మాఘ శుద్ధ
ఏకాదశి
శనివారం

మలేసియా సమస్య

మలేసియా, ఇండోనీసియా, ఫిలిప్పీన్ దేశాలు ముందుగా ఎటువంటి మరతులు లేకుండా మలేసియా వివాదాన్ని గురించి చర్చలుజరపడానికి అంగీకరించాయి. ఈచర్చలు సానుకూలమయ్యేందుకువీలుగా ఇండోనీసియా ప్రభుత్వం తన సైన్యాలకు యుద్ధవిరమణ ఉత్తర్వులు జారీచేసినట్లు డా॥ సుకర్ణో ప్రకటించారు. త్వరలోనే మూడురాజ్యాల మంత్రుల సమావేశం తాయ్‌లాండ్ రాజధానిసైన బాంకాక్‌లో జరుగబోతున్నది. నాలుగైదునెలలుగా రగులుతూ రక్తపాతానికికూడా దారితీసిన వివాదం ఇలా పరిష్కారోన్ముఖ మవడానికి జపాన్ కంబోడియాలు యథాశక్తి తోడ్పడినా, ప్రధాన కారకులు అమెరికా అటార్నీ జనరల్ రాబర్ట్ కెనెడీ. మూడురాజ్యాల అధినేతలమధ్య ఒప్పందంకుదర్చగలిగిన ప్రతిష్ఠ యావత్తు ఆయనదే.

మలేసియా వివాదంలో మధ్య వర్తిత్వం నెరపడానికి అమెరికా అధ్యక్షులు జాన్సన్ చే ప్రత్యేక దూతగా నియమింపబడిన రాబర్ట్ కెనెడీ మొదటటోకియోలో డాక్టర్ సుకర్ణోను కలుసుకుని మాట్లాడారు. పిమ్మట మనిలా వెళ్లి ఫిలిప్పీన్ అధ్యక్షులు మకాపగాలను ఒప్పించారు. ఆ తరువాత కౌలాలుంపూర్ సందర్శించి తుంకూతో సమాలోచించారు పిదప జకర్తాలో సుకర్ణోను కలుసుకుని తుది సమాధానం సాధించారు. ఇప్పుడు బ్రిటన్‌తో మాట్లాడటానికి లండన్ వెడుతున్నారు. ఇలా నిర్విరామంగా పట్టుదలతో ఆయన చేస్తున్న కృషి అందరి ప్రశంసలకు పాత్రమైంది. అసలు రాబర్ట్ కెనెడిని తమ దూతగా అధ్యక్షుడు జాన్సన్ నియమించడానికి కొంత ప్రత్యేకత ఉన్నది. మలేసియా వివాదానికి ఇండోనీసియా దురుసు వైఖరే మూలకారణం; ఇండోనీసియాను ఒప్పించి దారికి తీసుకుని రాగలవారు రాబర్ట్ కెనెడీ తప్ప మరెవరూ లేరు. రెండేళ్ల క్రితం పశ్చిమ ఇరియన్‌పై ఇండోనీసియావారు, హాలెండుకు తగాదా ముదిరి, పశ్చిమ ఇరియన్‌పై భారీయెత్తున దాడికి ఇండోనీసియా తలపడ్డప్పుడు అప్పటి అమెరికా అధ్యక్షుడు కీ॥ శే॥ జాన్ కెనెడీ పనుపున వెళ్ళి, డా॥ సుకర్ణోకు నచ్చచెప్పి యుద్ధాన్ని నివారించగలిగిన ఘనత రాబర్ట్ కెనెడీకి ఉంది; పశ్చిమ ఇరియన్ వివాదం చివరకు ఆయన చెప్పినట్లుగానే ఇండోనీసియాకు అనుకూలంగా పరిష్కారమైనందున, ఇండోనీసియా సద్భావాన్ని కూడా ఆయన పొందగలిగారు.

మలేసియా, ఇండోనీసియాలు రెండూ అమెరికాకు కావలసిన రాజ్యాలు. ఈ రెండు రాజ్యాలమధ్య సయోధ్యకోసం నాల్గునెలలుగా అమెరికా ప్రయత్నిస్తోంది. మలేసియానుధ్వంసం చేసి తీరుతామని కంకణంకట్టుకున్న ఇండోనీసియా ఇవాళ లొంగి వచ్చిందంటే, ప్రపంచాభిప్రాయం తమకు పూర్తిగా వ్యతిరేకమవడంతోపాటు అమెరికా ఒత్తిడికూడా సానాటికి ఎక్కువవుతూఉండటం ముఖ్యకారణం. ఆర్థికసహాయానికి, ఆయుధసహాయానికి ఇండోనీసియా అమెరికాపై ఎక్కువగా ఆధారపడివుంది. మలేసియా వివాదం తలయెత్తినతర్వాత ఇండోనీసియా అభివృద్ధికిస్తున్న ఋణాన్ని అమెరికా బందు చేసింది. వివాదం తేలేవరకూ ఆయుధ సామాగ్రి సప్లయిచేసేదిలేదని ఖండితంగా చెప్పింది. ఇది ఇంకా ఇలాగేసాగితే, నూతన ఆర్థిక సహాయం బిల్లు క్రింద అన్ని రకాలసహాయమూ ఆఖరికి ఏటా 8 కోట్లడాలర్ల బియ్యం సప్లయి ఆగిపోయేపరిస్థితి ఏర్పడింది. ఇక మలేసియా చూడ్డామా అనేకరాజ్యాల పరిగణన పొందింది; సమితిలో సభ్యత్వరాజ్యంగా ప్రవేశించింది; యుద్ధంద్వారా కబళించడానికి బ్రిటిష్‌సైన్యాలు అడ్డు నిలిచాయి. ఈ పరిస్థితిలో సంప్రతింపులుతప్ప ఇండోనీసియాకు గత్యంతరంలేదు.

ఇప్పుడు మలేసియా వివాదంపై చర్చలకు ఒప్పుకున్నంత మాత్రాన, చర్చలుఫలిస్తాయన్న హామీలేదు. అవి నిజంగా ఫలించాలంటే ఇండోనీసియా రెండుపనులు చేయాలి: (1) తామిప్పుడు జారీచేసిన యుద్ధవిరమణ ఉత్తర్వును, తమ గెరిల్లా సైనికులు తు. చ. తప్పకుండా పాటించేట్లు చేస్తూ, దొంగచాటుగా ఉత్తర బోర్నియో ప్రాంతంలో ప్రవేశించినవారిని ఉపసంహరించాలి; అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా చేయాలి; (2) ఇంకా మలేసియాను భగ్నం చేస్తామన్న బింకాలను కట్టిపెట్టి యదార్థపరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలి. మలేసియా వివాదానికి సంబంధించిన నాయకత్రయం విజ్ఞప్తి ప్రకారం, నూతన రాజ్యావతరణకు మునుపే, ఉత్తర బోర్నియో సారవాక్‌లలో సమితి తన ఆధ్వర్యాన ప్రజాభిప్రాయం సేకరించింది; ఇండోనీసియా ఫిలిప్పీన్ల అభ్యంతరాన్ని పరిశీలించి, ప్రజాభిప్రాయసేకరణకు అనుసరించిన పద్ధతులు సరైనవేనని తీర్పుఇవ్వడం జరిగింది. ఈ ప్రజాభిప్రాయం ప్రకారం సారవాక్ బోర్నియో ప్రజలు ఇండోనీసియాలో చేరడానికి ఇష్టులుగాలేరని తేలిపోయింది. ఈ పరిస్థితిలో ఇండోనీసియా మలేసియా విషయంలో ఇంకా ఏం ఆశిస్తున్నదో తెలియదు.

నెహ్రూపై సింహళ సెనేటర్ విమర్శ

కొలంబో, జనవరి 23: గత మంగళవారం నాడు సెనేట్‌లో ప్రభుత్వపక్షం సభ్యుడు శ్రీ సి. డి. ఎస్. పిరిపర్డ్నే తన ఉపన్యాసంలో భారతప్రధాని శ్రీ నెహ్రూనుగూర్చి చేసిన వ్యాఖ్యానాలను పెక్కుమంది సెనేట్ సభ్యులు నిన్న, నేడు ఆయనను ఘాటుగా విమర్శించారు.

1963: శాస్త్రరంగంలో అమెరికా విజయాలు

గత సంవత్సరం అమెరికా విజ్ఞాన శాస్త్ర రంగంలో సాధించిన గొప్ప విజయాలలో ఒకటి లేజర్ పరిశోధన. అంటే రేడియేషన్ ప్రసరణం ద్వారా కాంతిని విస్తరింప చేయుటం. (లైట్ యాంప్లిఫికేషన్ బై స్టిమ్యులేటెడ్ ఎమిషన్ ఆఫ్ రేడియేషన్) ఈ సాధనాన్ని అమెరికన్ శాస్త్రజ్ఞులు 1960 లో కనిపెట్టారు.

1963 లో అందు వందల దాకా అమెరికన్ పారిశ్రామిక, ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలు ఈ లేజర్‌ను పరిశోధించటంలో దీని శక్తులను కనుగొనటంలో సుమారు 6 కోట్ల డాలర్ల దాకా ఖర్చు పెట్టినవి. దీని పరిశోధన, అభివృద్ధికిగాను అమెరికా ప్రభుత్వం నూరు కోట్లకుపైగా డాలర్లు ఖర్చు పెడుతున్నది.

1963 లో అమెరికన్ ఎలెక్ట్రానిక్స్ సంస్థ ఒకటి ప్రపంచంలో కెల్లా శక్తివంతమైన లేజర్‌ను కనిపెట్టింది. ఈ లేజర్ 1962 లో శాస్త్రజ్ఞులు చంద్రగోళానికి ప్రసారం చేసిన కాంతి కిరణం కంటే ఏడు రెట్లు అధిక కాంతిని ప్రసారం చేసింది. మరొక అమెరికన్ సంస్థ భారీ ఎత్తున ఉత్పత్తి చేయటానికి వీలయ్యే ఖరీదుగల ప్లాస్టిక్ లేజర్‌ను తయారు చేసింది.

1963 లో శాస్త్రజ్ఞులు లేజర్ కాంతిని అంతరిక్షంలో గుండా పంపటం ద్వారా టెలివిజన్ చిత్రాన్ని ప్రసారం చేయటంలో కృతకృత్యులైనారు. ఒకే ఒక లేజర్ కిరణం సిద్ధాంత రీత్యా, అమెరికాలోకి పంపబడే అన్నిరేడియో టెలివిజన్ సంకేతాలను, నూటికి నూరుపాళ్లు ఖచ్చితంగా ప్రసారం చేయగలదు.

1963 లో తొలిసారిగా ఒక "ఇంజక్షన్" లేజర్ ధ్వనిని ప్రసారం చేయగలిగింది. ఏ లేజర్‌కైనా వినియోగించే గరిష్ఠ విద్యుచ్ఛక్తి ప్రమాణం 5,00,000 కిలోవాట్స్. దీనికి ప్రత్యేక యాంప్లిఫయర్‌ను వినియోగిస్తారు. ఒక లేబరేటరీలో ఏ రంగుకిరణాన్నయినా ఎంత దూరమైనా పంపగల లేజర్‌ను తయారు చేశారు.

శస్త్ర చికిత్స, అంతరిక్ష కార్యకలాపాలు, వార్తా ప్రసారాలు, ఖగోళశాస్త్రం, పరిశ్రమలు, జాతీయ రక్షణ వగైరాలలో లేజర్ వల్ల విస్తృత ప్రయోజనం ఉంటుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

* * *

పరమాణు శక్తి శాంతియుత ప్రయోజనాల విస్తృత రంగంలో 1963 లో అమెరికా నూతన స్థాయిని అందుకొన్నది. పది లక్షల కిలోవాట్ల అణు విద్యుచ్ఛక్తిని అమెరికా ఉత్పత్తి చేయగలిగింది. మరొక 20 లక్షల కిలోవాట్లు ఉత్పత్తి చేయగల అణువిద్యుదుత్పాదక కేంద్రాలు నిర్మాణంలోనో, నిర్మాణ సన్నాహాలలోనో ఉన్నవని అణుశక్తి కమిషన్ చేర్మన్ డాక్టర్ గ్లెన్ టి. సీబర్గ్ చెప్పారు.

రెండు 'బ్రీడర్' రియాక్టర్లు పని ప్రారంభించినవి. ఇవి తాము వినియోగించుకొని ఇంధనం కంటే హెచ్చు ఇంధనాన్ని ఉత్పత్తి చేయగలవు. వీటిలో ఒక దాని పేరు మిషిగన్‌లోని ఎన్రికో ఫెర్మీ అణు విద్యుచ్ఛక్తి కర్మాగారం. దీని నిర్మాణం అంతా పూర్తి అయిన తరువాత 20,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగలదు.

రెండవ ప్రయోగాత్మక బ్రీడర్ రియాక్టరు ఐడాహోలో ఉన్నది. ఇంకా ఐడాహోలో అణు విద్యుచ్ఛక్తి యంత్రంలో సీటిని మరగ బెట్టటం ద్వారా తొలిసారిగా పొడి ఆవిరిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల యంత్ర సామర్థ్యం పెరుగుతుంది, దానితోపాటు ఇంధనపు ఖర్చు తగ్గుతుంది. పోర్ట్‌రికోలో కూడా ఇటువంటి కర్మాగారం ఒకటి నిర్మాణమౌతున్నది.

ఇది 16,300 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది. సౌత్‌డకోటాలోని పొడి ఆవిరి అణు విద్యుచ్ఛక్తి కర్మాగార నిర్మాణం పూర్తి కావచ్చింది.

పీక్వా (ఒహైనా) లోని అణు విద్యుచ్ఛక్తి యంత్రంలో స్వయంకృత అణు విచ్ఛేదనం ప్రారంభించబడింది: ఇది విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే "అర్గానికి" రియాక్టరు. పురపాలక సంఘంచే నిర్వహించబడే తొలి అణువిద్యుచ్ఛక్తి యంత్రం ఇది.

* * *

హైపెనర్జీలో ఫిజిక్సులో మౌలిక పరిశోధనలు జరిపేనిమిత్తం ప్రపంచంలో కెల్లా పెద్ద వాటిల్లో మూడవదైన అణువిచ్ఛేదనయంత్రాన్ని స్థాపించటం జరిగింది. ఇది 1,270 కోట్ల ఎలెక్ట్రాన్ వాల్టుల శక్తిగల ప్రోటాన్స్ కిరణాన్ని జనింప చేస్తుంది. షికాగోసమీపాన ఉన్న ఇల్లినాయ్‌లోని "సెంట్రల్" ఒక్కొక్క బెబ్బరు 10,000,000,000,000 (పది లక్షల కోట్లు కణాలను పుట్టిస్తుంది. మామూలు తయారు చేసిన అతిశక్తివంతమైన సాధనం ఇది.

న్యూజెర్సీలోని బెవిల్లేనియా, ప్రిన్స్‌టన్ యూనివర్శిటీలు పని చేయిస్తున్న మరొక ప్రోటాన్ యాక్సిలరేటర్ 300 కోట్ల ఎలెక్ట్రాన్ల శక్తిగల ప్రోటాన్ల కిరణాన్ని జనింప జేసింది. పదార్థ స్వభావ పరిశీలనకు ఇది తోడ్పడుతుంది. ఇది పై—మెసన్స్ (పియాన్స్) కె. మీసన్స్ అని మధ్యరకపు శక్తిగల ప్రాథమిక కణాలను అధికంగా తయారు చేస్తుంది. ఈ యాక్సిలరేటర్ సెకనుకు 19 బిలియన్ల ప్రోటాన్లను సరఫరా చేస్తుంది. ఇటువంటి ఇతర యాక్సిలరేటర్ల కంటే ఇది 100 రెట్లు అధికం. స్పెంటిస్టులు ఎన్ని హామ్సు కణాలతో పని చేయగలిగితే వారి పరిశోధన అంత బాగా సాగుతుంది.

అణుశక్తి కమిషన్ తాలూకు బ్రూక్‌హేవెన్ లేబరేటరీ (న్యూయార్కు) లో "యాంటీ—జి—జీరో" అనే పదార్థం విజ్ఞాన సిద్ధాంతాన్ని ధ్రువ పరుస్తున్నది.

రిఫ్రిజిరేషన్‌తో పని లేకుండా కొన్ని రకాల ఆహార పదార్థాలను రెండేళ్లపాటు రేడియేషన్ ద్వారా నిల్వ చేయటానికి అమెరికన్ ఆర్మీవారు మసాచుసెట్స్‌లోని రేడియేషన్ లేబరేటరీలో ముమ్మరంగా కృషి చేస్తున్నారు. మేసాచుసెట్స్‌లో అణుశక్తి కమిషన్‌వారు చేపలను పెహెచ్చురాలం నిల్వ చేసే నిమిత్తం ఒక చేపల ఇర్రేడియేటరును నిర్మిస్తున్నారు.

* * *

పరమాణు ప్రక్రియద్వారా విద్యుత్తును జనింపజేసే పరిశోధనలో 1963 లో శాస్త్రజ్ఞులు "ప్లాజ్మాలు" లేక తీవ్ర లయస్కాంత క్షేత్రాలలో ఉండే అయాన్లతో నిండిన ఉష్ణ వాయువులను గురించి అదనంగా తెలుసుకొన్నారు. కాలిఫోర్నియా యూనివర్శిటీలో పరిశోధకులు ప్లాజ్మా ఉష్ణోగ్రతను 200 సెంటిగ్రేడు డిగ్రీల దాకా పెంచగలిగారు. ఈ వేడి సౌరగోళాంతర్భాగపు వేడికంటె అర్ధ సెకనుకు పదిరెట్లు అధికం.

ఒక పారిశ్రామిక లేబరేటరీ నిరంతరం వెలిగే ప్లాజ్మాకాంతికిరణాన్నిసృష్టించింది. ఇదిమూడు సెకనులపాటు కారు నడపడానికి పనికొచ్చేటంత శక్తివంతమైనది. ప్లాజ్మా వాయువును ఉక్కుగుండునుంచి జనింపజేస్తారు. ఇందుకు ఆర్గన్ లేక జెనాన్ వాయువు, 50,000 వాట్ల విద్యుచ్ఛక్తి వినియోగిస్తారు.

* * *

విపరీతంగా కంప్యూటర్ల వాడకం ఈ యేడు శాస్త్రజ్ఞులకు ఎంతో ఉపయోగపడింది. ఏరో స్పేస్ ఇంజనీర్లు వీటిని, విమానాలను, రాకెట్లను తనికీచేయడానికి ఉపయోగించుకొన్నారు. జీవశాస్త్రజ్ఞులు కంప్యూటర్లతో ప్రోటీమాల్ క్యూల్స్‌ను పరిశీలించారు. పురాతత్వ శాస్త్రవేత్తలు ప్రాచీన నాగరికతా అవశేషాల పరిశీలనకు వీటిని ఉపయోగించుకొన్నారు.

అమెరికన్ విశ్వ విద్యాలయాలు పరిశోధన నిమిత్తం ఎలెక్ట్రానిక్ కంప్యూటర్లను ఏర్పాటు చేసుకొంటూనే ఉన్నారు. వ్యాపారసంస్థలు ఉపయోగించే కంప్యూటర్ల సంఖ్య పదివేలకు పెరిగింది. వెస్ట్‌కోస్టులో ఒక రసాయనిక యంత్రాన్ని డిజైను చేయటానికి, సాధన సామగ్రి ధరలు నిర్ణయించటానికి పూర్తిగా కంప్యూటరును వినియోగించటం జరిగింది.

తాజాగా మౌత్ స్కూల్ ఎలెక్ట్రానిక్స్‌తో వేరుసెనగ గింజంత చిప్స్‌ను తయారు చేశారు. ఇవి కంప్యూటరువలెనే పని చేస్తుంది. 1963 లో తయారైన ఒక కంప్యూటరు సెకనుకు 3,57,000 కూడికలు, 1,78,500 హెచ్చవేతలు చేయగలదు. ఈ కంప్యూటర్లు అమూల్యమైన అపారమైన సమాచారాన్ని దాచగలవు.

అతి సూక్ష్మ ట్రాన్సిస్టర్లు, ముద్రించబడిన సర్కిట్లు, కాంతితో సమానమైన వేగంతో పనిచేయగల చిన్న కంప్యూటర్లు తయారుచేయటాని స్పెంటిస్టులకు తోడ్పడినవి. ఇటువంటి తొలి మినిట్‌మన్ మైక్రో ఎలెక్ట్రానిక్ కంప్యూటరు లాస్‌ఏంజెలెస్‌లో ప్రదర్శించబడింది.

* * *

1963లో వాతావరణ శాస్త్రజ్ఞులు, వాతావరణ సిద్ధాంతాలను రూపొందించే నిమిత్తం, వాతావరణ సమాచారాన్ని కనుగొనే నిమిత్తం కంప్యూటర్లను విస్తారంగా వినియోగించారు. షికాగో యూనివర్శిటీ ఆచార్యుడు, అమెరికన్ మీటియోరాలాజికల్ సొసైటీ అధ్యక్షుడు అయిన డాక్టర్ హెరాల్డ్ ఆర్. బైర్స్, తుఫాను ఉరిమే మేఘాలనుంచి పుట్టే భూమివైపు పయనిస్తుందనే తన నూతన సిద్ధాంతాన్ని పరీక్షించటానికి కంప్యూటరును ఉపయోగించాడు.

అమెరికా వెదర్ బ్యూరో, నౌకాదళంవారు ఉత్తర అట్లాంటిక్‌లో సిల్వర్ అయోడైడ్‌తో ఉష్ణమండల తుఫాన్ల గతులను మార్చటం ఎట్లాగో తెలుసుకొనే నిమిత్తం కంప్యూటర్లను వినియోగించారు. ఇట్లా చేసిన తరువాత రెండు తుఫాన్లు తమ మార్గాలను మార్చుకున్న సూచనల కానవచ్చినవి. ఈ విషయంలో అమెరికా జాతీయ సైన్సు ఫౌండేషన్ ఈ పరిశోధనకృషికి ఇతోధిక ప్రోత్సాహ మిచ్చింది.

* * *

1963 లో రెండు భారీ టెలిస్కోపులు పరాంత రిక్ష పరిశీలన ప్రారంభించినవి. వీటిలో ఒకటి ప్రపంచంలోకెల్లా పెద్దది. పోర్టోరికోలోనూ, రెండవది ఒహైయో స్టేట్ యూనివర్శిటీలోనూ ఉన్నవి.

అమెరికా, ఇంగ్లండు, ఆస్ట్రేలియా ఖగోళ శాస్త్రజ్ఞులు అయిదు సుదూర నక్షత్ర మండాలలను కనుగొన్నారు. వీటిలో రెండు పాలపుంత కంటె కాంతివంతమైనవి. పాలపుంతలో 10,000 కోట్ల నక్షత్రాలు ఉన్నవి. పై రెండింటిలో ఒకటి 360 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నది. (ఒక్కక్క కాంతి సంవత్సరం దూరం ఆరు లక్షల కోట్ల మైళ్లు.)

1,200 కోట్ల కాంతి సంవత్సరాల దూరంనుంచి నక్షత్రాలను చూచే అవకాశం ఉన్నదని కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఒక "రేడియో నక్షత్రం" 2,000 సూర్యులకంటె శక్తివంతమైనదని ఈ ఇన్‌స్టిట్యూట్‌లో జరిపిన పరిశీలనలో తేలింది.

ఖగోళ శాస్త్రజ్ఞులూ, తదితర శాస్త్ర రంగాలవారు 1963 అంతా కూడా ప్రశాంత సౌర పరిశీలన' కార్యక్రమానికి సన్నాహాలు చేస్తూ వచ్చారు. ఈ కార్యక్రమం 1964 జనవరి 1 వ తేదీన ప్రారంభించబడింది. 1957—58 నాటి అంతర్జాతీయ భూతిక విజ్ఞాన సంవత్సర కృషికంటే కూడా ఇది మరింత సమగ్రమైనదిగా ఉంటుంది. కనుక, శాస్త్రవేత్తలు వాయు ఉంటుంది. కనుక, శాస్త్రవేత్తలు వాయు జ్వాలలు (ఏడ్ గాస్లే(ధ్రువ కాంతులు (అరోరా(విశ్వ కిరణాలు (కాస్మిక్ రేస్(, అయోనావరణం (అయోనాస్ఫియర్(, భూ అయస్కాంత క్షేత్రం (జియో మేగ్నెటిజమ్(, ఉల్కా విజ్ఞానం(మీటియోరాలజీ, సౌర ప్రవర్తనలు (సోలార్ యాక్టివిటీ(అలను గురించి పరిశీలనలు జరపటానికి విస్తారంగా ఏర్పాట్లు చేసుకొన్నారు. అమెరికా జాతీయ అంతరిక్ష, విమాన విషయాల సంస్థ (నాసా(అనేక రకాల పరిశీలనలూ, కొలతలు సేకరించటాన్ గాని, రాకెట్లను ఉపగ్రహాలను సిద్ధంగా పెట్టి ఉంచింది.

భూమికి 1000 కిలో మీటర్లు ఆపైన ఉన్న ప్రదేశాన్ని పరిశీలించటంలో ప్రపంచ వ్యాప్తమ సహకారాన్ని ప్రోత్సహించే ఒక కార్యక్రమం నిమిత్తం 1963 లో శాస్త్రవేత్తలు సమాచార వివరాలు సేకరించటం ప్రారంభించారు. దీనిని పూర్వపు ప్రపాత సభకం (అప్పర్ మేస్ఫిల్ ప్రాజెక్టు(అంటున్నారు. హిందూ మహా సముద్ర పరిశీలన సభకంలో అమెరికన్ శాస్త్రజ్ఞులు గత సంవత్సరంలో అనేక దేశాల శాస్త్రవేత్తలతో, కలసి చేశారు. మరికొందరు అమెరికన్ శాస్త్రవేత్తలు దక్షిణ ధ్రువంవద్ద అమెరికా జాతీయ విజ్ఞాన శాస్త్ర సంస్థ ఆధ్వర్యాన సహకార ప్రాతిపదికపై పరిశోధన జరిపారు.

1963 లో సూర్య గ్రహణం వచ్చినప్పుడు జెట్ విమానంమీద ఆకాశంలోకి వెళ్ళి 'సమాచార సేకరణ' కు పూనుకొన్నప్పుడు ఆ అమెరికన్ విమానంలో అమెరికన్లతో పాటు ఇతర దేశాల శాస్త్రజ్ఞులు కూడా ఉన్నారు. జెట్ విమానంతో అటువంటి పనికి పూనుకొనటం అదే మొదటిసారి. దాని ఫలితాలు 1964 లో వెల్లడించబడతాయి.

* * *

ఈభూగోళంమీద 270 కోట్ల సంవత్సరాల క్రితమే సూక్ష్మ పుష్ప జాతులు ఉన్నట్టు రసాయనిక భాగాలాలు తమకు లభించినవని కార్నిగీ ఇన్‌స్టిట్యూట్‌వారు 1962 డిసెంబరులో వెల్లడించబడ్డారు. దక్షిణ రోడీషియ ప్రాంతంలో రాళ్లలోఉన్న కర్బనం ఏ కాలం నాటిదో తెలుసుకొనటానికి వీరు రేడియో ధార్మిక పంచాంగ పద్ధతిని ఉపయోగించారు.

నెవాడాలో లభించిన మానవ అవశేషాలు 13,000 సంవత్సరాల నాటివని 1963 లో శాస్త్రవేత్తలు నిర్ణయించారు. పశ్చిమార్ధ గోళంలో మనుష్య ఉనికిని గురించిన అతి పురాతన కాలం ఇదే.

* * *

అమెరికన్ శాస్త్రవేత్తలు 1963 లో కూడా క్లినాన్ కలిసి ఉండే కొత్త రసాయన మిశ్రమాలను ఉత్పత్తిచేశారు. 1962 మధ్య నాటికివరకు క్లినాన్ అనేది రసాయనికంగా బదమై బదిగా భావించేవారు. 1962 లో దీని ఫార్ములా స్‌తో కలుస గలిగారు. అప్పటి నుంచి క్లినాన్‌ను, డాన్ క్రిస్టన్ అనే పదార్థాలలో కలిసిన పందు దానిలో ప్రతిక్రియ ఉంటుంతని గమనించారు. ఈ రెండు పదార్థాలు కూడా అపురూపమైన వాయువుపదార్థాలు. 1963 చివరలో ఒక పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త క్లాధిన్ సెంటాప్లాథిట్ అనేక ఒక అపూర్వ మిశ్రమ పదార్థాని సృష్టించారు. మరొక శాస్త్రవేత్త "డెనార్ బెంజిన్" అనే మరొక పదార్థాని సృష్టించాడు. దీనిని సృష్టించటం అసాధ్యమని అనుకొనేవారు.

మొలిబ్డెనమ్ పదార్థానికి 'సూపర్ కండింగ్' ధర్మాని అపాదించటానికి 30 ఏళ్లగా చేసిన పరిశోధనల ఫలితంగా ఒక అమెరికన్ లేబరేటరీలో ఈ రహస్యం కనుగొనారు. అదేమిటంటే, ఈ లోహం పరిశుద్ధంగా ఉన్నప్పుడు సువా డిగ్రీకి పైన ఒక్క సెంటీగ్రేడు ఉష్ణోగ్రత వద్ద దీనికి విద్యు ప్రవాహాని నిరోధించే శక్తి పూర్తిగా ఉడిగి పోతు ది. ఇదివరలో 23 పదార్థాలు సూపర్ కండక్టర్లని కనిపెట్టారు.

* * *

అక్టోబరులో అమెరికా జాతీయ విజ్ఞాన శాస్త్రాల అకాడమీ శత వార్షికోత్సవాల సందర్భంలో ప్రెసిడెంటు కెనెడీ అమెరికా, తదితర దేశాల శాస్త్రవేత్తలను ఉద్దేశించి ఇట్లా చెప్పారు:

"సృజనాత్మక కలాపంగా ఈ విశ్వంలో మానవుని బుద్ధిని వికసింపచేసే భ్యోతిగా, మానవుడు స్వీయ స్వభావాని అవగాహన చేసుకొనటంలో తోడ్పడే నిధిగా విజ్ఞాన శాస్త్రం మన సంస్కృతికి అనేక విధాల దోహదం చేస్తుంది. పరిజ్ఞాన నాని ఏకం చేయటానికి విజ్ఞాన శాస్త్రం అతి శక్తివంతమైన సాధనం. కనుక భవిష్యత్తులో ఇది అవధులను పాటించకుండా సమస్యలను పరిష్కరించబూనుకోవాలి. ఇక దాని ముఖ్య ధర్మాలలో ఒకటి. ఈ అవధులు వివిధ శాస్త్రాల మధ్య ఉండేని కావచు. దేశాల మధ్య తరిహద్దులు కావచు. లేదా మానవుని శాస్త్ర తదితర ఆలోచనల మధ్య అలు కావచు. విజ్ఞాన శాస్త్రం తన సృజనాత్మక వాగ్దానాని పాలించవలసిన యుగం వెనుకపుపోగమిస్తున్నాము. ఆ విధంగా పాలిస్తే ఇది ఈ ప్రపంచాన్ని కని విని ఎరుగనంద స్వర్గధామంగా మార గలదు."

కైరో, బెల్గ్రేడ్‌లకుత్వరలో దినేష్‌సింగ్ ప్రయాణం

తటస్థరాజ్యాల సమావేశ ప్రతిపాదన, ప్రపంచ వ్యాపార సభలపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 23: విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ త్వరలో కైరో, బెల్గ్రేడ్‌లను సందర్శించి ఆ దేశనాయకులతో ఉభయులకు ఆసక్తికల అనేక విషయాలపై, ముఖ్యంగా తటస్థరాజ్యాల సమావేశ ప్రతిపాదన, రానున్న సమితి ప్రపంచ వ్యాపారసభను గురించి చర్చిస్తారని నే తిక్కడ తెలిసింది.

శ్రీ సింగ్ వచ్చేవారం మొదట్లో ఢిల్లీనుండి కైరో వెళ్తారని అనుకుంటున్నారు. ఆయన సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటోకు ప్రధానివద్దనుండి సందేశాలను తీసుకొని వెళ్ళవచ్చునని తెలుస్తున్నది. శ్రీసింగ్ కైరోలో మూడురోజులు ఉన్నాక బెల్గ్రేడ్ వెళ్తారు. అక్కడ కూడా మూడురోజులపాటు ఉంటారు.

తటస్థరాజ్యాల సభవిషయంలో సన్నగిల్లిన ఉత్సాహాన్ని పుంజుకోవటానికి సన్నాహాలు ప్రయత్నాలు జరుపబడుతున్నాయని, రెండవ బాండుంగ్ సమావేశం ఏర్పాటుకు మాలీ శ్రీ చౌ—ఎన్—లేతో అంగీకరించిందని, నేడిక్కడ అభిజ్ఞవర్గాలద్వారా వెల్లడైంది.

తటస్థరాజ్యాల సభలో సింహళదేశం పాల్గొంటుందని, ఆఫ్రికా—ఆసియా రాజ్యాల సభలో దాను బహుశా పాల్గొనవచ్చునని చెప్పటంలో పరస్పర విరుద్ధమైన దేదీలేదని ఎందుకంటే ఈ రెండునమావేశాలు వేర్వేరు ప్రయోజనాలు, లక్ష్యాలను ఆశిస్తున్నాయని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే వెల్లడిచేసినట్టు కొలంబో నుండి వార్త వచ్చింది.

ఈ సమయంలో తటస్థరాజ్యాల సమావేశం ఏర్పాటైతే అది ప్రత్యేక అంతర్జాతీయ వివాదాలనుగూర్చి పరిశీలించగల స్థితిలో ఉండదని ఆమె అన్నారు. ఆ సమావేశం నిరాయుధీకరణకు సంబంధించిన మరికొంత అభివృద్ధిని సాధించటానికి, వలస తత్వ నిర్మూలన సమస్యలపై దృష్టిని కేంద్రీకరించగలదని ఆమె చెప్పారు: ఈ సమస్యలు ముఖ్యమైనవే అయినప్పటికీ కొన్ని ప్రత్యేక వివాదాల పరిష్కారానికి తోడ్పడటానికి సింహళదేశం ఆఫ్రికా—ఆసియా సమావేశాల్లో పాల్గొనటంకూడా అవసరమని ఆమె అన్నారు.

సెనెట్‌లో సింహళ ప్రభుత్వ విదేశాంగ విధానంపై విశ్వాసరాహిత్య తీర్మానం లేనందీయబడింది. దానిపై జరుగుతున్న నాలుగురోజుల చర్చలో ఆమె పాల్గొన్నారు.

పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ సింహళ యాత్రపై వచ్చిన విమర్శను శ్రీమతి సిరిమావో ఖండించారు.

కార్పొరేషన్ ఎన్నికలకు నామినేషన్

మద్రాస్, జనవరి 24: కార్పొరేషన్ ఎన్నికల సందర్భమున ఇవాళ మధ్యాహ్నం వరకు వందకుపైగా నామినేషను పత్రాలు దాఖలు అయ్యాయి. నిన్న, మొన్న మొత్తము 179 నామినేషనులు దాఖలు అయ్యాయి. నామినేషనులు దాఖలుచేయుటకు వ్యవధి ఇవాళ మధ్యాహ్నం 3 గంటలతో ముగుస్తుంది.

పంచాయతీలకు క్రమంగా రెవిన్యూ అధికారాలుదత్తం

గుడివాడసభలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య వివరణ

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, జనవరి 20: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఇక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ గ్రామాల అవసరాలు గ్రామప్రజలే తీర్చిదిద్దుకొనడానికి అమలుగా క్రమేపీ రెవెన్యూ అధిక

నిర్నిబంధంగా ఫ్రాన్స్‌చే చైనాప్రభుత్వం గుర్తింపు

ఫ్రెంచి విదేశాంగమంత్రి వెల్లడి: నాటోతో సంప్రదించనందుకు బెల్జియం విచారం

పారిస్, జనవరి 22: ఉభయ దేశాలు ఎట్టి షరతులు పాటించనవసరం లేకుండానే ఫ్రాన్స్ చైనాను గుర్తించనున్నదని విదేశాంగమంత్రి శ్రీ మారిస్‌కూవ్ డిమర్‌విల్లే నేడు ఫ్రెంచి పార్లమెంటు తాలూకాకు విదేశీ వ్యవహారాల సంఘానికి తెలియజేశారు.

ఈ గుర్తింపుతోపాటు ఫ్రాన్సు తైవాన్‌లో తనకుగల సంబంధాలను తెలెంపులు చేసుకోవలసిన పనిలేదని ఆయన సేర్కొన్నారు.

అంతేకాక తైవాన్‌తో సంబంధాలనుచెడ్చేదం చేసుకొనడానికి ఫ్రాన్స్ చొరవ తీసుకొనదని కూడా ఆయన స్పష్టం చేసినట్లు ఏ దేశీ వ్యవహారాల సంఘం తాలూకువర్గాలు తెలియజేశాయి.

పెకింగ్‌ను గుర్తించాలన్న ఉద్దేశ్యం ఫ్రాన్సుకు కొన్నిసంవత్సరాలక్రితమే కలిగిందని, కాని ఇండో-చైనా, అల్జీరియా యుద్ధాలమూలంగా నిర్ణయాన్ని "తాత్కాలికంగా రద్దు" చేసుకోవలసి వచ్చిందని శ్రీ మర్‌విల్లే ఆ సంఘానికి చెప్పారు.

"అయితే 1963 లో ఒక ముఖ్యమైన పరిణామం కలిగింది. సోవియట్ యూనియన్‌కు చైనాకుమధ్య సిద్ధాంత సంబంధమైన తగాదావచ్చి, ఏకాంత కమ్యూనిజం అంతమైంది. ఈ చీలిక మూలంగా చైనా సుస్థిర స్వతంత్రదేశమైంది. అంతర్జాతీయ రాజకీయాలలో అది ఒక వాస్తవిక అంశం. అందువల్ల ప్రస్తుత పరిస్థితి ఇకమీదట కొనసాగించే అవకాశంలేదని ఫ్రెంచి ప్రభుత్వం భావించింది" అని ఆయన వివరించారు.

ఏమైతేనేం, పెకింగ్‌లో ఫ్రెంచివ్యవహార్తమ్రాలయే ఉంటారా? అని ప్రశ్నించగా "లేదు" అని ఆయన సమాధానం చెప్పినట్లు తెలిసింది.

చైనాను గుర్తించడాన్నిబట్టి ముందు ముందు ఉత్తరవియత్నాం, ఉత్తరకొరియా లనుగూడా గుర్తిస్తారని అర్థం చేసుకోవచ్చునా అని అడుగగా ఆయన "లేదు" చెప్పినట్లు గూడా తెలియవచ్చింది.

ఈ సందర్భంలో ఫ్రెంచిప్రభుత్వం తన నిర్ణయాన్ని, భారతదేశం, ఫార్మోజాసహా దీనిలో లనక్షిప్తపున్నదేశాలకు, బిలోపా సమష్టివిపణి దేశాలకు, ఉత్తరఆఫ్రికా రాజ్యాలకు, సోవియట్‌యూనియన్, పాకిస్తాన్, జపాన్, లావోస్, కాంబోడియాదేశాలకు అప్పుడే తెలియజేసిందని శ్రీ మర్‌విల్లే చెప్పినట్లుగూడా వెల్లడి లయింది.

ఫ్రాన్స్ ఇప్పుడు చైనాను గుర్తించటం వల్ల, సమీపలో చైనా ప్రవేశం సమస్యపై దాని ప్రభావం ఉంటుందనీ, సమయం వచ్చినప్పుడు ఫ్రాన్సు తన వైఖరిని నిర్ణయించుకోగలదనీ ఆయన చెప్పారు.

బెల్జియం విదేశాంగ మంత్రి వ్యాఖ్య

బ్రస్సెల్స్, జనవరి 22: నాటోరాజ్యాలలో ముందుగా సమాలోచనలు జరుపకుండా చైనా రివల్యూషన్‌ను గుర్తించాలని ఫ్రాన్స్ నిర్ణయించుకొనడం విచారకరమని బెల్జియం విదేశాంగ శాఖమంత్రి శ్రీ పాల్-హెన్రీ స్పాక్ నేడు ఇక్కడ చెప్పారు.

సమిష్టి రక్షణ లక్ష్యంతో ఏర్పాటైన నాటో ఇప్పుడు సమిష్టి రాజకీయ, సాంఘిక సాధనంగా మారిందనికూడా ఆయన చెప్పారు.

పెకింగ్ ప్రభుత్వాన్ని కాస్త ముందు వెనుకలుగా గుర్తించక తప్పకపోయినా, ప్రస్తుత పరిస్థితులలో ఫ్రాన్స్ దానిని గుర్తించటంవల్ల నిష్టమ పరిణామాలు కలుగుతాయని ఆయన భావిస్తున్నారు.

ఎప్పుడు, ఏ పరిస్థితులలో బెల్జియం, పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించేది తాము చెప్పజాలమని, అయితే అది అందుకు నిర్ణయించుకుంటే మాత్రం ఇతర నాటోరాజ్యాలకు అనుగుణంగా వ్యవహరించటం భాయమని తెల్పారు.

జపాన్ ప్రభుత్వ ప్రతినిధి ధృవీకరణ

టోక్యో, జనవరి 22: చైనా రివల్యూషన్‌లో దాదాపు నెలరోజులు "పునః ప్రారంభించుకోదలచి" నట్లు ఫ్రాన్స్ జపాన్‌కు తెలియజేసిందని జపాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ధృవపరచారు.

జనవరి 17 న లేదీన తమ రాయబారి ఫ్రెంచి విదేశాంగ మంత్రిని కలుసుకున్నప్పుడు ఈ విషయం తెల్పారని జపాన్ మంత్రివర్గ ప్రధాన కార్యదర్శి శ్రీయుత మికుహాగనే విలేకరులకు చెప్పారు.

మక్‌పగాల్ వ్యాఖ్య

మనీలా, జనవరి 22: చైనా ప్రభుత్వాన్ని ఫ్రాన్స్ గుర్తించటంవల్ల "స్వతంత్రవిధానాలాన్నుగల సంబంధించిందాక ఫిలిప్పీన్స్ తీవ్రరూపం దాలిచగలదు" నప్పటికీ ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు శ్రీ మకపగాల్ నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

మనిలాలో చైనా వ్యవహారాన్ని ఫిలిప్పీన్స్ ప్రతిపక్షాలు ఇకపుడల కూడా కొనసాగుతుందని ఆయన విలేకరులతో తెలియజేశారు.

బెల్గ్రేడులోని అధికారులకు, పీకింగ్‌లోని రాయబారి వర్గానికి మధ్య సంప్రదింపులు జరగకుండా ఇరువైపుల వారు ఇష్టపడుతున్నట్లు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు శ్రీ మకపగాల్ నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

రిపబ్లిక్ ఉత్సవం

నెహ్రూ హాజరయ్యే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 22: ప్రధాని శ్రీ నెహ్రూ రిపబ్లిక్ దినోత్సవ కవాతుకు హాజరు కాగలరని ప్రధానమంత్రి భవనానికి సన్నిహిత వర్గాలద్వారా తెలిసింది.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ప్రధాన మంత్రిని కలుసుకుని సుమారు 30 నిమిషాల పాటు సమాలోచనలు జరిపారు. అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికూడా ప్రధాన మంత్రితో కొంతసేపు గడిపారు. కాశ్మీర్ నాయకులు శ్రీయుతులు జి. ఎం. సాదిక్, మీర్ ఖాసిమ్, విదేశీ వ్యవహారాలశాఖ సీనియర్ అధికారులు సైతం శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

నిశ్శాంతి తీసుకునేందుకు కైరో రావలసిందని ఆహ్వానిస్తూ సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌నుండి ఒక సందేశం ప్రధానమంత్రికి నేడు అందింది.

శ్రీ నెహ్రూ త్వరలో కోలుకోవాలని శుభాకాంక్షలు తెల్పుతూ బోర్డాన్ రాజు హుస్సేన్ కూడా ఒకసందేశం పంపారు.

అలహాబాదులో యజ్ఞం

ప్రధాని శ్రీ నెహ్రూ ఆయురారోగ్యాభివృద్ధికోసం నేడు అలహాబాదులో 24 గంటల పాటు ఒక "యజ్ఞం" జరిగింది.

గవర్నర్ శ్రీ విశ్వనాథ్‌దాస్ యజ్ఞానికి హాజరయ్యారు.

గార్గేయపురానికి మంచినీటి పథకం

ఈ 29 న ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

కర్నూలు, జనవరి 22: కర్నూలు తాలూకా గార్గేయపురం గ్రామంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 28 న మంచినీటిసరఫరా; జిల్లా పరిషత్తు హైస్కూలుభవన శంఖుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో శాసనసభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి; వ్యవసాయమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి; ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య పాల్గొంటారు.

దారెస్సలాంలో భారత్ హైకమీషన్

న్యూఢిల్లీ, జనవరి 23. దారెస్సలాంలో భారత హైకమీషన్ ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబాలు క్షేమంగా వున్నట్లు ఇక్కడికి వార్త వచ్చింది.



శ్రీ కామరాజనాడార్ ఈ నెల 21 వ తేదీన ఢిల్లీలో అఖిలభారత కాంగ్రెసు కార్యాలయానికి వచ్చి, అధికారబాధ్యతలను స్వీకరించినప్పుడు తీసిన ఫోటో.

105 మిలియన్ డాలర్ల పెట్టుబడితో పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 23: పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు నొకదానిని స్థాపించటానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఇందు నిమిత్తం ఒక బిల్లు పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదించబడుతుంది.

ఈ బ్యాంకు రిజర్వుబ్యాంకు అధీన సంస్థగాపుంటుంది. 105 మిలియన్ డాలర్లు అమలుచేయబడిన పెట్టుబడితో, 21 మిలియన్ డాలర్లు చెల్లించిన మూలధనంతో ఇది ప్రారంభమవుతుంది. దీనికి బ్యాంకింగ్ కంపెనీల చట్టం వర్తించదు. స్వల్పకాలపు డిపాజిట్ల విషయంలో ఇది మామూలు వ్యాపారపు బ్యాంకులతో పోటీచేయదు.

అయితే ఒకటి రెండేండ్ల తర్వాత చెల్లించదగు ఫిక్సెడ్ డిపాజిట్లను ఇది స్వీకరించవచ్చు. బాండ్లు జారీచేయటంద్వారా ఋణాలు స్వీకరించవచ్చు. ఆ బాండ్లకు ప్రభుత్వ హామీ వుంటే వుండవచ్చు, లేకపోతే లేదు.

ప్రభుత్వం దీనికి 21 మిలియన్ డాలర్ల ఋణం నష్టిలేకుండా ఇస్తుంది. ఈ సొమ్మును 15 ఏండ్లు గడిచిన దరిమిలా ప్రారంభించి 15 సమమైన వాయిదాలలో బ్యాంకు వాపస్ చేయవలసి వుంటుంది.

అమెరికా ఏ. ఎల్. 480 నిధులనుంచి కూడా దీనికి ఋణాలు లభించవచ్చు.

ఈ బ్యాంకు సాధారణంగా ఉన్న పరపతి సంస్థలకు డబ్బు సమకూర్చటమే పనిగా పెట్టుకొంటుంది. ఆ సంస్థలన్నిటిలోనూ వాటాలు, నాటి బాండ్లు, డిబెంచర్లు కూడా తీసుకోవచ్చు. అంతేకాక స్టాకులు, షేర్లు సెక్యూరిటీలకు హామీ నిలవటం, ప్రధాన పరిశ్రమల స్థాపనకు తోడ్పడటం, ప్రభుత్వ యాజమాన్యానగల పరిశ్రమలకు పెట్టుబడి పెట్టటం వగైరా ఈ బ్యాంకు చేస్తుంది.

నేతాజీ జయంతి

తపాలాబిళ్లలు విడుదల: బోస్‌కు నాయకుల జోహార్లు

న్యూఢిల్లీ, జన 23: నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ 67 వ జన్మదినోత్సవం సందర్భంలో తపాలా బిళ్లలను జారీచేస్తున్న అవసరంలో జరిగిన ఉత్సవంలో నేతాజీకి జోహార్లు అర్పించబడినాయి.

15 నయాపైసలు, 55 నయాపైసలు విలువగల ఈ స్టాంపులను దేశీయాంగమంత్రి శ్రీ నందా విడుదలచేశారు. శ్రీయుతులు షానవాజ్ ఖాన్, నూర్‌ఉద్దీన్ అహ్మద్, బి. భగవతి ఈ ఉత్సవానికి హాజరైనారు.

భారతదేశంఅనుమతినిరులుగారవార్డ్‌ఇక్టా స్టాంపులను విడుదల చేస్తూవున్నదని, నేతాజీ బోస్ దేశ స్వాతంత్ర్యంకోసం తమ జీవితాన్ని అంకితంచేసి పోరాటం సాగించివున్నారని, ఆయన హృదయంలో మాతృదేశం అంటే ప్రేమతప్ప మరోప్రేమ లేనేలేదని శ్రీ నందా అన్నారు.

శ్రీ నూరుద్దీన్ అహ్మద్, శ్రీ షానవాజ్ ఖాన్‌లుగూడా మాట్లాడారు.

హైదరాబాద్, జనవరి 22: కోఆపరేటివు జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ మాధవరావు అన్నారని భారతప్రభుత్వము సాధారణ భీమా సహకార సంఘాల నిర్వహణగూర్చిన పరిశీలనాబృందము సభ్యుడుగా నియమించారు.

శ్రీలంకలో పెకింగ్ వైఖరి కమ్యూనిస్టులు

పోటీ పార్టీ ఏర్పాటు

కొలంబో, జనవరి 23: సింహళం కమ్యూనిస్టుపార్టీలో పెకింగ్ అనుయాయులు ఇప్పుడు పోటీ పార్టీని ఏర్పాటుచేశారు.

ఈ పార్టీపేరు గూడా "సింహళ కమ్యూనిస్టుపార్టీ"యే.

ఈ పార్టీకి నాయకులు శ్రీయుతులు షణ్ముగదాసన్; ప్రేమ్‌లాల్ కుమారసి. వీరిని తమధ్యనే అసలు పార్టీలోంచి బహిష్కరించారు.

ఈ తిరుగుబాటుదార్లు గత వారంలో "సింహళ కమ్యూనిస్టుపార్టీ" ఏడవ మహాసభను జరుపుకున్నారు. 35 మంది సభ్యులతో ఒక కేంద్ర సంఘాన్నికూడా ఎన్నుకున్నారు. ఈపార్టీ మహాసభలకు సింహళంలోని 109 అసెంబ్లీ శాఖలనుండి 339 మంది ప్రతినిధులు హాజరయినట్లు గూడా ఈ పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు.

సింహళం అసలు కమ్యూనిస్టు పార్టీకి డా. విక్రమసింఘే, శ్రీ పీటర్ క్యునిమాక్‌లు నాయకులు.

ఇప్పుడు ఏర్పడిన పోటీపార్టీ "పితాకేంద్ర సంఘం విధానాలను తిరస్కరించింది. మాస్కో సంధిని ఖండించింది. స్టాలిన్‌కు, అల్బేనియా కమ్యూనిస్టుపార్టీకి జేజేలు కొట్టింది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని ఖండించింది.

చక్కెర కొనుబడి

మాస్కో, జనవరి 23: 1965 నుంచి 1970 వరకూ 6 ఏండ్లకాలంలో క్యూబా నుంచి 240 లక్షలటన్నుల చక్కెర కొనటానికి సోవియట్ యూనియన్ సమ్మతించింది.

పౌనుకు 6 సెంట్లు చొప్పున ఈ చక్కెరను ఇవ్వవలసిన మొత్తానికి సరిపోను సోవియట్ వస్తువులను, క్యూబాకు కావలసిన వాటిని, సరఫరా చేస్తుంది.

ఈ పరతులంతో పెర్త్‌క ఒడంబడిక ఒకటి సోమవారంనాడు చేసుకోబడిందని, శ్రీ కాస్ట్రో, శ్రీ క్రుశ్చేవ్ దానిపై చేవ్రాళ్లు చేశారని టాస్‌వార్తా సంస్థ రాత్రి వెల్లడించింది.

రష్యా తనకు కావలసినంతకన్న ఎగుమతి చేయటానికి కూడా తగినంత చక్కెరను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ క్యూబాలోగలస్నేహపూర్వాద్భావాల దృష్ట్యా ఈ ఒడంబడిక చేసుకోబడిందని ఆవార్తా సంస్థ వివరించింది.

చక్కెర ప్రస్తుత సూక్ష్మాటుధర పౌనుకు 10.34 సెంట్లున్నది. ప్రపంచ ధరలో ఎగుడు దిగుడుల ప్రభావం లేకుండా చేయటానికి క్యూబా దీర్ఘకాల అభివృద్ధి పథకాలకు దృఢమైన పునాదివేయటమే మా పథకం అని ఈ సోవియట్ రష్యా చెప్పుచే ధర ఈ 6 ఏండ్లూ ఒకేరీతిగా వుండటానికి అంగీకరించబడింది.

చాగ్లా అధ్యక్షుడుగా కేంద్ర విద్యాప్రణాళికా బృందం

న్యూఢిల్లీ, జనవరి 23:

విద్యావ్యవహారానికి సంబంధించి భారతప్రభుత్వం శ్రీ చాగ్లా అధ్యక్షుడుగా 14 మంది సభ్యులతో కేంద్ర ప్రణాళికా బృందాన్ని ఏర్పాటుచేసింది.

వచ్చే 15 ఏళ్ళలోను (1966-81) విద్యాభివృద్ధికార్యక్రమ స్వరూపం ఎట్లా వుండాలో పరిశీలిస్తూ, ఈ బృందం నాల్గవ ప్రణాళికలో చేర్చవలసిన విద్యాసంబంధమైన పథకాలను; కార్యక్రమాలను వివరంగా తయారు చేయవలసి వుంటుంది. ఈ 15 ఏళ్ళ విద్యా కార్యక్రమ స్వరూపాన్ని గూడా సిద్ధం చేయవలసివుంటుంది.

ఈ బృందంలో ఇతర సభ్యులు; (1) శ్రీ భక్తవత్సలం (2) డా. వి. కె. ఆర్. వి. రావు; (3) డా. డి. ఎస్. కొఠారి; (4) శ్రీ పి. ఎస్. కిర్పాల్; (5) శ్రీ పి. కె. ఘోష్ (6) శ్రీ ఎస్. హెచ్. జహీర్ (7) శ్రీ యూడ్ సింద్రసింగ్ (8) శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ (9) శ్రీ ఎస్. నటరాజన్; (10) శ్రీ ఆర్. ఎ. గోపాలస్వామి; (11) శ్రీ ఆర్. ఆర్. సింగ్ (12) శ్రీ ఉ. కె. చంద్రమణి (13) శ్రీ జి. పి. నాయక్-శ్రీ నాయక్ ఈ బృందం కార్యదర్శిగా పనిచేస్తారు.

ఈ వ్యవహారంలో ఆ నిష్ణాతులు తమ సూచనలను ఈ బృందం కార్యదర్శి శ్రీ జి. పి. నాయక్ (కేంద్రవిద్యాశాఖ, న్యూఢిల్లీ) మార్చి 15 లోగా అందజేయవలసివుంటుంది.

సైకిల్ పై బెంగుళూర్ యువకుని దేశయాత్ర

హైదరాబాద్, జనవరి 23: బెంగుళూరుకు చెందిన ఎస్. సద్భావాలు అనే యువకుడు సైకిలుమీద భారతదేశ పర్యటన సాగిస్తూ యీ 20 న యిక్కడికి వచ్చారు.

నవంబర్ 24 న ఫిలిప్పీనుండి యీ పర్యటన ప్రారంభించి యింతవరకు 1483 మైళ్ళు చుట్టివచ్చారు. ఈ పర్యటనలో లయన్ అగ్రా, ఇండోర్, బొంబాయి, నాసిక్, సోలాపూర్ దర్శించారు.

అనుమసముద్రం పద్ధు ఆనకట్ట

పబ్లిక్ వర్క్సుమంత్రి ప్రారంభోత్సవం

వెల్లూరు, జనవరి 23: అనుమసముద్రపద్ధు నీరబీరు వాగుపై ఆనకట్టను పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి నేడు ప్రారంభోత్సవము చేశారు. సభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

నూపరంగెండింగ్ ఇంజినీరు శ్రీ రాజారావు లయనుముడీను సభకుయుగూర్చిన వివరాలతో నివేదికను చదివారు. ఈ పథకముద్వారా 54,480 ఎకరాలకు నీరు అందుతుందని 100 టన్నులకు పైగా ఆహారధాన్యాలు 60 టన్నులు అధికోత్పత్తి అవుతుందని అన్నారు. (స్వ. వి.)

కాశ్మీర్ చర్చకు భారతప్రతినిధి

ఎవరిని పంపేదీ ఇంకా నిర్ధారణ కాలేదు

న్యూఢిల్లీ, జనవరి 23: పాకిస్తాన్ కోరికపై భద్రతామండలి పాల్గొనవలసిన కాశ్మీర్ చర్చలో పాల్గొనటానికి ఎవరిని పంపాలనేది ఇంకా నిర్ధారణ కాలేదని నేడిక్కడ తెలిసింది.

అయితే, ఇప్పుడు ఈచర్చ అవసరమనిపించే కొత్త పరిణామం ఏదీ జరగనందున ఉన్నత స్థాయి వారి నొకరిని పంపించకపోయ్యవచ్చని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

సత్యాగ్రహానికి రైతుల దృఢసంకల్పం

అనంతపురం, జనవరి 23: ఈ జిల్లాలోగల అనంతపురం భూమిశిస్తును ప్రభుత్వం ఉపసంహరించుకొనకపోతే, రాష్ట్రంలో సత్యాగ్రహమును ప్రారంభించటానికి రైతులు దృఢనిశ్చయముతోవున్నారని గత సోమవారం ఇక్కడ జరిగిన అఖిలపక్ష కార్యాచరణసంఘ సమావేశం వెల్లడించింది.

ఈ సమావేశంలో శాసనసభ్యులు శ్రీ వాసిలా గోపాలకృష్ణయ్య, శ్రీ టి. నాగిరెడ్డి, శ్రీ కె. ఎల్. నరసింహారావు గారు ప్రసంగించారు. శాసనసభలో పరిషత్ నాయకుడు శ్రీ సుబ్బారావు, సోషలిస్టు, ప్రజాతంత్రపార్టీ నాయకుడు శ్రీ రామాచార్యులుగూడా ఉపన్యసించారు.

రాజధాని వార్తలు

రాజధానీనగరం అభివృద్ధి

కార్పొరేషన్‌కు ప్రభుత్వ శ్రీముఖం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23: రాజధానీ నగరమును అందముగా తీర్చిదిద్దే నిమిత్తము ప్రభుత్వము ఇచ్చిన రు 30 లక్షలో కొంచెం గూడా ఖర్చుపెట్టవందుకు ప్రభుత్వము కార్పొరేషన్‌ను మందలించింది.

నెల్లాళ్ళలోగా నగరమును అందముగా పుంచుటకు చర్యలు తీసుకొనకపోతే ప్రభుత్వము ఈ పథకము అమలుకు ఒక ప్రత్యేకోద్యోగిని నియమించగలదని కార్పొరేషన్‌కు ప్రభుత్వము శ్రీముఖము జారీచేసింది.

రు 30 లక్షలేగాక వివిధ పథకాలకు సంబంధించిన స్థానులను, అంచనాలనుగూడా ప్రభుత్వము కార్పొరేషన్‌కు లభ్యంచేసింది. వీనిని అమలుచేయడమే కార్పొరేషన్ పని.

హుస్సేన్‌సాగర్ కట్ట అభివృద్ధి, పార్కు ఏర్పాటు, జంటనగరాల్లో రాజవీధులను వెడల్పు చేయడము ఈ పథకములలో వున్నాయి. వీనిని అమలు జరుపవలసిందిగా కోరి సంవత్సరమైనా కించిత్ పని జరుగకపోవడము ఆశ్చర్యంగావుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

సమష్టి వ్యవసాయం: బలరామిరెడ్డి సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 23: వ్యవసాయదారుల ఆదాయాన్ని పెంచటానికి సమష్టి వ్యవసాయం ఒక మార్గమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ వి. బలరామిరెడ్డి నొక్కి వక్కాణించారు. వ్యవసాయరంగంలో యంత్రాలు వాడుకచేయదుతున్న దృష్ట్యా ఈ పద్ధతి వల్ల పనులుకూడా దొరుకుతాయని ఆయన అన్నారు.

నిన్నసాయంత్రం వార్షిక కోళ్ళప్రదర్శనంలో బహుమతులను పంచిపెడుతూ ఆయన కోళ్ళపెంపకం శాస్త్రీయ పద్ధతులపై జరగాలని సూచించారు.

ప్రారంభంలో ప్రదర్శనం తాలుకు కన్వీనర్ డాక్టర్ అహ్మదుద్దీన్ మంత్రికి స్వాగతమిచ్చారు. పశు సంరక్షణశాల డైరెక్టర్ డాక్టర్ సి. ఎం. ఎస్. నాయుడు స్వల్పంగా ప్రసంగించారు.

ఎగ్జిబిషన్ సంఘం కార్యదర్శి శ్రీ రంజిత్ సింగ్ వందనసమర్పణ కావించారు.

హైదరాబాద్‌లో టెలెక్సు సర్వీసు

హైదరాబాద్, జనవరి 22: హైదరాబాద్‌లో త్వరలోనే ఆటోమాటిక్ టెలెక్సు సర్వీసును ప్రారంభించనున్నట్లు టెలిగ్రాఫ్ డిపార్టుమెంటుద్వారా తెలుస్తున్నది. ప్రస్తుతము ఈ ఏర్పాటు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్, అహమ్మదాబాద్‌లో వున్నది. హైదరాబాద్ ఆరవనగరము అవుతుంది.

అనుబంధ కళాశాలల సమస్యలు

విద్యామంత్రికి కాలేజీ ఉపాధ్యాయుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 22: ఆంధ్రప్రదేశ్‌లోని అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల సంఘం తరఫున ఒక సమిష్టి ప్రతినిధివర్గం విద్యామంత్రి శ్రీ సి. పి. జి. రాజును కలుసుకుని ఆయనకు ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించింది.

అనుబంధ కళాశాలలు, వాటిలో పనిచేసే లెక్చరర్ల సేవా నిబంధనలను మెరుగుపరిచే మార్గాలను పరిశోధించటానికి ఒక సంఘం ఏర్పాటుచేయబడిందని శ్రీరాజు తెల్పారు. ఈ కళాశాలకు గ్రాంటులను క్రమబద్ధం చేయటానికి ప్రభుత్వ గ్రాంటుల సంఘం ఏర్పాటు చేయబడుతుందని ఆయన తెల్పారు. తమ శక్త్యానుసారం సాయపడతామని ఆయన ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చారు.

తమ మంత్రిత్వశాఖకు లభ్యమయ్యే నిధులలో 40 శాతాన్ని తృతీయ ప్రణాళిక నాలుగవ సంవత్సరంలో రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థలకు కేటాయించనున్నట్టు ఆయన చెల్లడిచేశారు.

విశ్వ విద్యాలయాల పరిశోధన సంఘం నిర్ణయించిన వేతన స్కేళ్లను తక్షణం అన్ని కళాశాలలో అమలు చేయబడేట్లుగా చూడాలని ప్రతినిధివర్గం విజ్ఞప్తిపత్రంలో సేర్కొన్నది.

ప్రతినిధివర్గంలో శ్రీ ఈ. లక్ష్మీకాంతరావు (భీమవరం కళాశాల ప్రిన్సిపాల్), శ్రీ బి. నరసింగరావు, శ్రీ కె. గోపాలకృష్ణమూర్తి (వి. వి. కళాశాల లెక్చరర్లు), శ్రీ కె. దత్తాత్రేయులు (ఎస్. బి. సైన్సు కళాశాల లెక్చరర్) ఉన్నారు.

స్వాతంత్ర్యయోధుల వైఖరిలో మార్పు

సుబ్బారెడ్డి ఖండన

హైదరాబాదు, జన 23: స్వాతంత్ర్యం సమరం జరిగిన సమయంలో జైలుకు వెళ్లిన కొందరు గతంలో గడించుకున్న పేరు ప్రభ్యాతులను నమ్ముకుని జీవించటానికి, అప్పటి తమ త్యాగాల పేరు చెప్పుకుని ఆర్థిక సంపదను పెంపొందించ చేసుకోవటానికి చూపుతున్న మొగ్గుదలను ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఖండించారు.

నిన్న రిట్జ్ హోటల్లో 'ప్రజాస్వామ్యం—భారత రిపబ్లిక్' అనే విషయంపై ఆయన ప్రసంగించారు. హైదరాబాదు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది.

చుట్టూ ఏం జరుగుతున్నదో ప్రపంచ భవిష్యత్తు ఏమిటో మేధావులు తీవ్రంగా ఆలోచించవలసిన సమయం ఆసన్నమైందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఒకరి నరిపాడ్డులపై మరొకరు దురాక్రమణ జరుపుతున్నంతవరకు ప్రపంచంలో శాంతి ఏర్పడజాలదని ఆయన అన్నారు.

హైదరాబాదు అర్థికసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ అయ్యర్ వందనసమర్పణ కావించారు.

ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 23: ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించనున్న ప్రాథమిక, ప్రవేశ, విశారద, పూర్వోత్తరణ భాగపరీక్షలు ఫిబ్రవరి 16, 17, 18 తేదీలలో జరుగగలవని పరిషత్ పరీక్ష కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

అనుమతిపత్రాలు ఈ నెల చివరివారములో లభించగలవని కేంద్ర వ్యవస్థాపకులకు పంపబడుతాయి. నేరుగా పరీక్షా శుల్కమును చెల్లించిన అభ్యర్థులు అనుమతి పత్రములు వారి సొంత సొంత చిరునామునకు పంపుటకు జరుగగలదని ఆయన తెలియజేస్తున్నారు.

పదవీకాలం ముగిసే పరిషత్ సభ్యులు

హైదరాబాద్, జనవరి 22: పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గముల నుండి పరిషత్ సభ్యులుగా ఎన్నికైన వారిలో శ్రీయుతులు సి.ర్రి వెంకటసుబ్బయ్య, వి. కృష్ణారెడ్డి, ఎస్. రామకృష్ణయ్య, డి. వి. సుబ్బాశాస్త్రి సభ్యత్వమునుండి 1964 జూన్ 30 న వైదొలగుతారు.

* * *

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిముక్కల బ్రహ్మయ్య జనవరి 26 న ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం, గాంధీ భవన్‌పై రిపబ్లిక్ దినోత్సవము సందర్భమునకు పతాకావిష్కరణ చేశారు. కార్పొరేషన్ భవనముపై మేయరు శ్రీ జనార్దన్‌లాల్ పతాకము ఎగురవేస్తారు. కమ్యూనిస్టు పార్టీ, జనసంఘం, స్వతంత్రపార్టీ, రిపబ్లిక్ పార్టీలు కూడా రిపబ్లిక్ దినోత్సవము జరుగుతాయి. సికింద్రాబాద్ మైదానములో రిపబ్లిక్ దినోత్సవము జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కవాతును సందర్శించి వందనస్వీకారము చేస్తారు.

* * *

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రెంచి రీడరు శ్రీ ఎ. డి. భోగ్లే జనవరి 28,29 తేదీలలో ఆర్ట్సు అండ్ కామర్సు కళాశాల రూం నెం. 104 లో మధ్యాహ్నం 12-35 లకు "ఫ్రెంచి ప్రెస్ టుడే" "లేమాండే పత్రికల్‌గూర్చి ఉపన్యసిస్తారు. సమావేశపు చైర్మెన్ శ్రీ నరేంద్రభాస్కర్ అధ్యక్షత వహిస్తారు. ఫ్రెంచి సాహిత్య తరలు, ఇతర అంశాలు కూడా చర్చిస్తారు.

అణువిద్యుత్ కేంద్రాల స్థాపన

సోవియట్ సాంకేతిక సహకారంపై చర్చలు

బొంబాయి, జనవరి 22: విద్యుచ్ఛక్తి తక్కువలసిన యురేనియానికి బదులు దేశంలో దొరికే థోరియమ్ వినియోగించుకోవటానికి వీలుగా అణువిద్యుత్కేంద్రాల స్థాపనలో సోవియట్ సాంకేతిక సహకారంగురించి ఇక్కడ చర్చలు జరిగాయి.

భారత అణుశక్తిసంస్థ ప్రధానాధికారి డా. హెచ్. జె. భాభా ఆయన సహచరులూ, రష్యా నుంచివచ్చిన శాస్త్రజ్ఞులతో ఈ చర్చలు సాగించారు. ఆ శాస్త్రజ్ఞులు ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 1 వరకూ ఉదయపూర్‌లో జరుగనున్న అంతర్జాతీయ అణుశాస్త్రజ్ఞుల ప్రథమ మహాసభలో పాల్గొనటానికి వచ్చారు.

సమితి సర్వసభ్య సమావేశం

అమెరికా ఎన్నికలవల్ల వాయిదాపడే సూచన

ఐక్యరాజ్యసమితి, జనవరి 22: నవంబరులో అమెరికా ఎన్నికలు జరిగేంతవరకు వచ్చే సర్వసభ్య సమావేశాన్ని వాయిదావేసే అవకాశాన్నిగూర్చి అమెరికా ప్రతినిధివర్గం ఇతర ప్రతినిధివర్గాలను కదిపి చూచిందని నేడిక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

సర్వస

నవంబరునెలలో భారతబాలబాలికల కళాప్రదర్శనం ఢిల్లీలో జరిగినప్పుడు శ్రీమతి ఇందిరాగాంధి దర్శించారు.

దక్షిణకమాండ్‌కు ట్రాఫీ : సర్వీసెస్ సోకర్

బెంగుళూరు, జనవరి 23 : ఇక్కడిరాజేంద్ర స్టేడియంలో నిన్న సాయంత్రం జరిగిన అంతర సర్వీసెస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో నిరుటి విజేతలైన దక్షిణ కమాండ్‌జట్టు, నౌకాబలం జట్టును, 4–0 గోలులతో ఓడించి తిరుగు నిలుపుకున్నది.

* సిటీ సినిమాలు *

ముచ్చటైన 3 వ అఖరువారము

సెలెక్ట్ - (మద్రాసు)

ఏ. నాగేశ్వరరావు, సావిత్రి, జానకి, గుమ్మడి, వాసంతి, ఎస్. వి. రంగారావుగారలు నటించిన

బాబూ మూవీస్ వారి

"మంచిమనసులు"

డైరెక్షన్ : ఆదుర్తి సుబ్బారావు

సాహినీస్ - ఫోన్ : 41310

రాజకుమారి థియేటర్

టి. నగర్, పాండిబజార్

26-1-64 అదివారం మ.12 గంటలకు

అంజలిదేవి-ఎస్. వరలక్ష్మి

నాగయ్య-కన్నాంబ

నటించిన తెలుగు చిత్రము

'నాగ పంచమి'

పండిత

డి. గోపాలాచార్యులవారి

దివ్యామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు-17

ఢిల్లీలో జరిగిన ప్రపంచ ప్రాచ్య పండితుల సదస్సు

తెలుగుపరిశోధకులు చర్చకుతెచ్చిన కొన్ని అంశాలు

(ఒక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 18 : ప్రాచ్య విద్యా విశ్వ సమ్మేళనం (ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఓరియంటలిస్ట్స్) ఈ నెల 4 నుంచి 10 వరకు వారం రోజుల పాటు వైభవోపేతంగా ఢిల్లీలో జరిగింది. కేంద్ర ప్రభుత్వ మంత్రి (ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహించారు. ప్రపంచం నాలుగుమూలల నుంచి 12 వందల మందికి పైగా పాల్గొని, ఈచిప్టాలజీ, బాబిలోనియా, హీబ్రూ, హిట్టైట్, కాకేషియా, టర్కీ, ఇరాన్, అస్సీరియాసీయా, తూర్పు ఆసియా, ఆఫ్రికా, భారతదేశాలకు సంబంధించిన వివిధ విషయాలను గురించి, ఇస్లాంను గురించి చర్చలు జరిపారు. 1000 పైగా పరిశోధనాత్మక వ్యాసాలు చదివారు. ఒక్క భారత దేశానికి సంబంధించిన విషయాలే—వైదిక సాహిత్యం, లౌకిక సంస్కృతం, మత వేదాంతాలు, చరిత్ర, రాజనీతి, భాషా శాస్త్రం— ఆధునిక భారత భాషలు అని—ఆరు శాఖల కింద విభజింప బడ్డాయి. ఆంధ్ర ప్రదేశ్ నుంచి 12 మంది విద్వాంసులు ఈ విశ్వ సమ్మేళనంలో పాల్గొని, పరిశోధనాత్మకమైన వ్యాసాలు చదివారు.

6వ తేదీ ఉదయం ఆధునిక భాషల శాఖలో భాషా శాస్త్రజ్ఞులు శ్రీ తిరుమల రామచంద్ర గాథా సప్తశతిలోని తెలుగు పదాలు అన్న విషయంపై వ్యాసం చదివారు. తెలుగునాడు ఉత్తరాపథ దక్షిణాపథాలను కలిపే కూడలి కావడం వల్ల ప్రాకృత మాతృ భాషగల పాలకులు ఆంధ్ర కర్నాటకదేశాలను పాలించడం వల్ల ఎన్నో తెనుగు కన్నడాది ఆర్యేతర భాషా పదాలు సంస్కృత ప్రాకృతాలలో చేరిపోయి, నేడు గుర్తింపు రానంతగా మారిపోయాయని, ఆయన అన్నారు. క్రీస్తు శకం ఒకటవ శతాబ్దికి పూర్వపు శాసనాలలోనే వేంగూరు నంటే తెలుగు ఊర్ల పేర్లు ఉండడమే కాక, మొదటి శతాబ్దంలో ఉన్న హాలశాతవాహన చక్రవర్తి సేకరించిన గాథా సప్తశతిలో అత్త, పొట్ట, బల్లెంక, పంది, ప్రత్తి, తురుపు, కుసుమ, ఏలక, తీరదు, చతుర్థీ విభక్తి ప్రత్యయమైన కై మొదలయినవి ఎన్నో మార్పులతో పొట్టం, అత్తా, వాటంకి, భాండి, ఫలహీ, తుప్ప, కుసుంభ, ఏలయ, తీరవి, కు మొదలయిన స్వరూపాలతో కనిపిస్తున్నాయని, ఇవి సంస్కృతేతర పదాలనడానికి గాథాసప్తశతి వ్యాఖ్యాత లయిన కులబాల దేవుడు మొదలు, దేశీ నామమాలా కారుడయిన హేమచంద్రుని వరకు ఇలాటి పదాలను దేశీ పదాలని నిండగించడమేనని తెలిపారు. ఆర్య ద్రావిడ జాతుల సమ్మేళనం వల్ల తెలుగు మొదలయిన ఆర్యేతర భాషా పదాలు సంస్కృత ప్రాకృత భాషా సాహిత్యాలలో చేరిపోవడం ఆశ్చర్యం కాదన్నారు.

వ్యాసంపై జరిగిన చర్చలలో ఈ పదాలు తెలుగువే అనడానికి వినిగమనం ఇవి నేటికీ తెలుగులో వ్యవహారంలో ఉండడం, సోదర ద్రవిడ భాషలలో మరుగుపడడమే నన్నారు.

ఆధునిక భాషా శాఖలో 6వ తేదీ మధ్యాహ్నం జరిగిన సమావేశంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆంధ్ర భాషాపన్యాసకులు డాక్టర్ కోరాడ మహాదేవ శాస్త్రి తెలుగు షష్ఠీ విభక్తి ప్రత్యయమైన "కున్" గురించి వ్యాసం చదివారు. తెలుగు వైయాకరణులు కున్ ప్రత్యయాన్ని సంస్కృత వ్యాకరణ మర్యాదను అనుసరించి షష్ఠీ గా పేర్కొన్నారు. ప్రధానంగా ఇది చతుర్థీ విభక్తి ప్రత్యయంగా ప్రయోగించ బడిందని అయిన అంటూ నిర్ణయించేడని కుమార సంభవం నుంచి సాక్ష్యం చదివారు. సప్తమీ విభక్తి ఈ ప్రత్యయాన్ని ప్రథమా, ద్వితీయా తృతీయా, పంచమీ, సప్తమీ విభక్తులలోను ప్రయోగించినట్టు నిరూపించారు. కున్ ప్రధానంగా కారక విభక్తితో ప్రయుక్త మైందని, అరుదుగా సంబంధార్థంగా ప్రయోగించ బడిందని అయిన తెలిపారు.

వ్యాసంపై జరిగిన చర్చలో పలువురు పాల్గొన్నారు.

చరిత్ర విభాగంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం చరిత్రాచార్యులు ప్రొఫెసర్ నారేమండ రామారావు "చక్కన్ ప్రాంతంలోని అలయ సమూహాల నిర్మాణం" గురించి వ్యాసం చదివారు. ప్రాచీన నాస్తుశాస్త్రజ్ఞులు ఈ సమూహాలను నిర్మించేటంలో శ్రద్ధ వహించలేదని, కుంకి, ఉత్తరాపథ, దక్షిణాపథ, చక్కన్ ప్రాంత సమూహాలను సమగ్రంగా పరిశీలించి ఎంచి దింపు, నిర్వహణం జరగాలని అయిన సూచించారు.

ఆధునిక భాషా విభాగంలో సుప్రసిద్ధ కవిరోధకులు, శ్రీ వి. వి. సీతారామయ్య (అడ్వకేట్— నెల్లూరు) విజయనగర సామ్రాజ్యంలో తెలుగు సాహిత్యాభివృద్ధిని గురించి వ్యాసం చదివారు. విజయనగర సార్వభౌముల ఆదరణ వల్ల తెలుగు సాహిత్య స్వర యుగంలో మచకరీంద్ర మెట్కి పూరిగిందని ఆయన వివిధోదాహరణలతో వివరించారు.

తొలి సంస్కృత విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సంస్కృతోపన్యాసకులు శ్రీ పి. శ్రీరామమూర్తి "భారతీయాలంకార శాస్త్రంలో చమత్కార ప్రస్థానం" గురించి వ్యాసం చదివారు. చమత్కారక అనే మాట అభినవ భారతిలో రస పర్యాయ వాచకంగా కనిపిస్తున్నదని, క్షేమేంద్రుడు తన చమత్కారాన్ని దశ విధాలుగా నిర్వచించాడని, విశ్వేశ్వరుడు "అబ్ధార్థో సచమత్కారో కావ్యం" అని చమత్కారాన్ని కావ్య నిర్వచనానికి మూలకారణంగా నిరూపించాడని, చమత్కారమనేది ఏ కళకైనా సామాన్య ధర్మమని, కావ్యమన్న కళాప్రక్రియకు చమత్కారంతో పాటు శబ్దార్థాలు అవసరమన్న లక్షణం విశ్వేశ్వరుని విశిష్టత అని ఆయన వివరించారు. కాగా, చమత్కార మంటే మొదట్లో రసమని ఉన్న భావం క్రమంగా కావ్య చమత్కృతి అన్నట్టు పర్యవసితం కావడాన్ని మమట జగన్నాథ పండితుని "స్వవిశిష్ట భావనా విషయ ప్రతిపాదకతా సంసర్గేణ చమత్కారత్వవత్వం కావ్యత్వం" అన్న కావ్య లక్షణ నిర్వచనంలో గ్రహించ వచ్చునని అన్నారు.

వ్యాసంపై జరిగిన చర్చలతో చమత్కార ప్రస్థానమనేది అలంకార శాస్త్రానికి అంధ్రుల ఈవి అని ఆయన స్పష్టపరిచారు.

మత వేదాంత విభాగంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం చరిత్ర పరిశోధకురాలు శ్రీమతి కొండూరి సరోజినీ దేవి "కృష్ణరాయల మతం' అన్న విషయంపై వ్యాసం చదివారు. కృష్ణరాయలు విశిష్టాద్వైతి అయినా ఇతర మతాలను కూడా ఆదరించిన ఉదారుడని, ఆముక్తమాల్యద, మనుచరిత్ర మొదలయిన కావ్యాల నుంచి ఉదాహరించారు. ఆముక్తమాల్యదలో రాయలు వివరించిన విశిష్టాద్వైతం గురుపరంపరా ప్రభావమనే గ్రంథం ఆధారంగా ఉన్నా, ఆయన పూర్వపర్యం పాటించక స్వతంత్రమైన పోకడలు పోయాడని ఆమె అన్నారు.

ఆధునిక భాషల విభాగంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తమిళ శాఖ ఆచార్యులు శ్రీ ఎస్. సుబ్బరెడ్డియార్ "ప్రాచీన తమిళ సాహిత్యంలో భారత సమైక్య భావన" అన్న విషయంపై వ్యాసం చదివారు. క్రీస్తు పూర్వంనుంచి కూడా హిమగిరి మొదలు కన్యాకుమారి వరకు గల భూభాగాన్ని తమిళ నిద్వాంసులు ఏక ఖండంగా భావించి, మత, విశ్వాస, సంప్రదాయాదులలో ఇతర ప్రాంతాలతో తామూ కలిసే ఉన్నామన్న భావాన్ని ఎలా స్పష్టపరచిందీ తమిళ సంగంసాహిత్యం మొదలు అర్వాచీన సాహిత్యం వరకు ప్రసంగిస్తూ శ్రీ రెడ్డియార్ ఈ అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

ఆఫ్రికా రాజ్యాల గురుస్థలుడుగూర్చి మాట్లాడుతూ "ప్రపంచమే ఒక జాతిమనస్సుకు నిర్మాణాత్మకమైన పరిష్కారాలు కనుగొనేందుకు "అమెరికా ఆఫ్రికా నాయకులు "విజ్ఞతతోనూ, ప్రమేయరహితంగానూ కృషి చెయ్యాలని అయిన సూచించారు.

అట్లాంటిక్ కూటమిలో ఈ నాడు ఏర్పడిన అవసరాన్ని ప్రస్తావించి, "చోపా భవిష్యత్తునుగూర్చి, నరోపా రాజ్యాలు ఒక అంగీకారానికి" రావలసి ఉన్నదని విదేశాంగ మంత్రి అన్నారు. అణ్వస్త్రాల వాడకం, నిషేధంతో జరోపాకు ఇతోధికమైన పెత్తనం ఉండవలసిన అవసరతను అమెరికా ప్రభుత్వం గుర్తించిందని తెల్పారు.

క్యూబాతో వాణిజ్యం చేస్తున్న దేశాలు ముఖ్యంగా క్యూబా అర్థికవ్యవస్థకు అతి ముఖ్యమైన సరుకులతో వ్యాపారం చేస్తున్న దేశాలు కాస్ట్రోప్రభుత్వంపట్ల "ఏర్పడిన ముప్పును తగ్గించడానికి ఈ ప్రాంతంలోని దేశాలు చేస్తున్న కృషిని దెబ్బతీస్తున్నాయ"ని శ్రీ రస్క్ చెప్పారు.

ప్రస్తుతం క్యూబాతో వాణిజ్యంచేస్తున్న పాశ్చాత్యరాజ్యాలు ఏమిటో అయిన పేరు పెట్టి చెప్పలేదు.

భారత, పాకిస్తాన్‌ల రక్షణపై అమెరికా శ్రద్ధ

ఇకముందుకూడా సహాయం చేస్తామని రస్క్

హామీ: రష్యా-చైనా తగాదాపై వివరణ

న్యూయార్క్, జనవరి 23 :

భారత, పాకిస్తాన్ దేశాల భద్రతను, అభ్యుదయాన్ని పటిష్టం చేయడానికి అమెరికా సహాయం చేస్తూనే ఉంటుందని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న ఉద్ఘాటించారు.

అయితే "ఈ ఉభయ దేశాలమధ్య దురదృష్టకరమైన సంఘర్షణ కొనసాగుతున్నందుకు" సదరు సమస్యను కూడా అయిన ఉటారు.

పెమ్యూనిస్టు కూటమిసంగతి ప్రస్తావించి, చైనా-సోవియట్ యూనియన్‌లమధ్య ఏర్పడిన వివాదం అతి ప్రధాన మైనదిగాను, సుదీర్ఘ పరిణామాలుకలదిగాను కనిపిస్తున్నదని శ్రీ రస్క్ తెలియజేశారు. ఆగ్నేయాసియాలో యుద్ధంవల్ల కలిగే ప్రమాదాలను దృష్టిలో గురించిన, ప్రపంచ వ్యాప్తంగా సమస్యలు పరిష్కారానికన్న తమ అభ్యర్థనను వారు పెడ నాడలేదనికూడా ఆయన చెప్పారు.

ఇక్కడ బర్నార్డ్ కళాశాల 75 వ వార్షికోత్సవాల సందర్భంలో ఏర్పాటైన సందర్శనలో పెక్కు ఉదాహరణలను రెడ్డియార్ చూపారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితి కారణంగా భారత సమైక్యం ప్రాధాన్యం పొందినదని శ్రీ రెడ్డియార్ వ్యాసంపై చాలా సేపు చర్చ జరిగింది.

చరిత్ర విభాగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వైద్య కళాశాలాచార్యులు, డాక్టర్ డి. వి. సుబ్బారెడ్డి "ప్రాచీన కాలంలో ప్రాచ్య జాతుల మధ్య వైద్య విజ్ఞానం ఆదాన ప్రదానాలు" గురించి వ్యాసం చదివారు. వేదకాలం నుంచి కూడా భారత దేశం తన వైద్య విజ్ఞానాన్ని ఇతరులకు సంచిపెడుతూ, ఇతర దేశాల నుంచి గ్రహించి స్వంతం చేసుకుంటూ ఎలా ముందంజ వేసిందో వివరించారు.

ఈ వ్యాసంపై జరిగిన చర్చలో పలువురు పాల్గొన్నారు.

మత— వేదాంత విభాగంలో శ్రీ వెంకటేశ్వర విద్యాలయం సంస్కృత శాఖాచార్యులు డాక్టర్ ఇ. ఆర్. శ్రీ కృష్ణశర్మ "మహా విద్య"ను గురించి వ్యాసం చదివారు. వాదీంద్రుడు మొదలయినవారు మీమాంసకుల శబ్ద నిత్యత్వ వాదాన్ని ఖండించడానికి కనిపెట్టిన విధానమే మహావిద్య అని ఆయన తెలిపారు.

మత— వేదాంత శాఖలో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం సంస్కృత శాఖ రీడరు డాక్టర్ వి. వరదాచార్యులు భారతీయ తత్త్వశాస్త్రంలో "నిర్వికల్పక" సవికల్పక సమాధుల" గురించి వ్యాసం చదివారు.

వైదిక సాహిత్య శాఖలో తిరుపతి కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం డైరెక్టర్ డాక్టర్ టి. ఆర్. శర్మ "ఋగ్వేదంలో మన్ ధాతువు అర్థ పరిణామాలను గురించి వ్యాసం చదివారు.

డాక్టర్ వి. సుబ్బారావు మొదలయిన పలువురు వ్యాసంపై కారణాంతరాల వల్ల రాలేక పోయారు.

విశాలాంధ్ర పత్రిక పక్షాన శ్రీ కంభంపాటి సత్యనారాయణ (సీనియర్), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంస్కృతం స్పెషల్ ఆఫీసర్ శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, శ్రీ పద్మల కోటేశ్వరరావు (గొట్టిపాడు) పరిశీలకులుగా సభలలో పాల్గొన్నారు.

12 వ తేదీ సాయంకాలం ఢిల్లీ, ఆంధ్రులు ఆంధ్ర మహిళాసభ పాఠశాల ఆవరణంలో ప్రాచ్య విద్యా విశ్వ సమ్మేళనంతో పాల్గొన్న తెలుగు ప్రాంతం విద్వాంసులకు సన్మానం జరిపారు.

రకములో విశిష్టమైనది... ఖర్చు తక్కువతో తిరిగేది...

గణేష్ డిలైట్ పాన్సులకు మంచి పనితనము, ఎట్టి ఒడుదుడుకు లేకుండా తక్కువ ఖర్చులో ఏళ్ళ తరబడి పనిచేయటము మొదలైన పాన్సుకు ఉండవలసిన ముఖ్య లక్షణాలన్నీ ఉన్నాయి. కాని ఇంతకంటే కూడా గణేష్ డిలైట్ పాన్స్‌లో నవ్యత ఒకటుంది. ప్రతి బ్లేడు కూడా అతి కర్చుతంగా శాస్త్ర సమ్మతమైన కోణంలో తగిలించబడింది-బ్లేడును తిప్పటం మంచటంగాని ఇతర పరిచేతలుగాని అవసరంలేదు. ప్రతీ గణేష్ డిలైట్ పాన్సు కూడా రిజైనుగో అందంగా పుంది, నిశ్శబ్దంగా అత్యధికంగా గాలిని కలిగిస్తుంది.

గణేష్ డిలైట్ పాన్స్

గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్

34-35 నజఫ్‌గర్ రోడ్, న్యూఢిల్లీ-15

సేల్సు డిపోలు :

మద్రాసు : గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, నెం. 2, తంబుచెట్టి వీధి.

విజయవాడ : [illegible] చౌక్.

JWT-GF-2425,28

బరువు చింతా

బక్కపలచగా

నీటుగా

పుంబుతుంది

లిమికాల్

బక్క పలచని, నీరైన రూపం-ఈనాడు బక్క పలచగా నుండుటకు, ముదతలేకుండా సరిపోవు పట్టి పేషనైన ఆకారంగల దుస్తులలో సొగసుగా నుండుటకు, కావలెను. బక్క పలచగా నగుట సులభం-ఇంక శ్రమకరమైన పథ్యం భోజనంగాని లేక వ్యాయామంగాని అక్కర్లేదు లిమికాల్ వాడితే చాలు.

పేపించుట సులభం-లిమికాల్ శాకాహారం, మూడు ఆకలిపుట్టించే రుచులలోగలదు-ఆరటి, పానకపుదినుసు (బాకాలెట్) నారింజ, లిమికాల్ వల్ల మాత్రమే మీరు వేగంగా తగ్గిపోగలరు, లేదా రోజు విడిచి రోజు క్రమేణా లిమికాల్ మరియు తక్కువ ఉష్ణకరమైన ఆహారం ఈ విధంగా మార్చువల్ల తగ్గిపోగలరు.

లిమికాల్ పూర్తిగా మీ ఆకలిని తీర్చును—ఇంక ఆహారం కొద్ది కొద్దిగా భుజింప నక్కర్లేదు! లిమికాల్ యందు మీ ఆకలిని అణచే లౌషధం లేదు. లిమికాల్ సేవించినపుడు మీరు మామూలు దినకృత్యాలను చేసుకోవచ్చును.

లిమికాల్ వాడి చూచిన రోధనలు ఒక వారంలో దాదాపు 3 నుంచి 5 పౌనులు వరకూ బరువు తగ్గుదలను నిరూపించినవి.

మీరు చేయవలసిందల్లా ఇంతే; ఒక గ్లాసుడు నీటిలో 4 పెద్దచెంచాల లిమికాల్ వేసి, బాగా కలిపి త్రాగండి! ఇది సంపూర్ణ ఆహారం. మామూలు ఆహారంతో సమానం.



ఇప్పుడు ఖర్చుతక్కువయగు కొత్త 1-8 కిలోగ్రాముల డబ్బాలలోకూడ లభించుచున్నది ఒక వారానికి సరిపోవును.

మీ డాక్టరుకూడా లిమికాల్ వాడమని సలహా నిచ్చును.

లిమికాల్

"పిక్చరింగ్ ఈజ్ పింపర్" అనే ఉచిత రంగు పుస్తకం కోసం వ్రాయండి : వరాలాయి కెమికల్స్, పోస్టు బాక్సు నం. 1888, బొంబాయి-1.

వర్తక ధర : 225 గ్రాముల డబ్బా రు. 6.56 న.పై. 1.8 కిలోగ్రాముల డబ్బా రు. 38.50 న.పై. పేమ్పు చార్జీలు మరియు స్థానిక పన్నులు అదనం.



ఆంధ్రలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు

మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య సూచన

తిరుపతి, జనవరి 23 : ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయిక ఆర్థికవ్యవస్థకు అనుబంధంగా చాలా పరిశ్రమలు నెల్కొల్పవలసిన ఆవశ్యకతను పరిశ్రమల మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య నొక్కివక్కాణించారు.

చేనేత్కర పరిశ్రమలాధికారులు, గ్రామీణ పరిశ్రమలశాఖల డైరెక్టర్లు సహకారాన్ని ప్రారంభిస్తూ, ఇటీవలి గ్రామీణుల ప్రయోజనార్థము గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమల విస్తరణపట్ల అధికశ్రద్ధ వహించవలసి వచ్చుతుందని మంత్రి డా. లక్ష్మీనరసయ్య అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడివున్నది. కాని ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి వ్యవసాయేతర పరిశ్రమలు అవసర పరిశ్రమాభివృద్ధి అవసరము.

అంతవరకు ప్రధాన రంగంలో 4 పెద్ద ప్రాజెక్టులను పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్రానికి నివేదిస్తున్నది. స్థానిక రంగములో విశాఖపట్నంవద్ద, భారీ పరిశ్రమలక్రింద రెండు ప్లాస్టిక్ ఫ్యాక్టరీలు నిర్వహిస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమల విస్తరణకోసం నల్గొండ, గుంటూరు, అనంతపురంలలో మూడు పైలట్ ప్రాజెక్టులు నిర్వహించడమైనది. గ్రామీణ పారిశ్రామికాభివృద్ధి పద్ధతిని పరిశీలించేందుకు ఈ పైలట్ ప్రాజెక్టులు ఉద్దేశించబడినవి."

చిత్తూరుజిల్లా పారిశ్రామిక సంఘ సభ్యులు, రేణిగుంట—చిత్తూరు పారిశ్రామిక వాడల సభ్యులు సమావేశంలో మాట్లాడుతూ, వారి పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వమే సబ్సిడీలు ఇవ్వవలసి వస్తుందని మంత్రి అన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలు పరిష్కరించేందుకు గాను విద్యుత్ సరఫరాలను అమలు జరిపేందుకు కేంద్రంనుండి ఇంకా కొంత డబ్బు రాష్ట్రానికి అవసరమన్నారు.

వివాహం

అనంతపురం, జనవరి 23 : శ్రీ శంకర నీలకంఠయ్య అను కుమార్తె విజయలక్ష్మి శ్రీ డి. రామారావు కుమారుడు శ్రీ డి. రామకృష్ణారావుకు యిచ్చి భీమేశ్వరాలయములో వివాహము జరిపించారు. (స్వ. వి.)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.